# విద్యార్థి వెలుగు

Volume II-Issue IV

April 2019







**– సంపాదకీయం**

# గాయాలు

రోమ్ సామ్రాజ్యాన్ని గుర్తు చేసుకున్నప్పుడు జూలియస్ సీజర్‌ను మరిచిపోలేము. రోమ్ సామ్రాజ్య సైన్యాధ్యక్షుడిగా ప్రత్యేక పాత్ర వహించి చరిత్ర ప్రసిద్ధుడయ్యాడు. రోమా సామ్రాజ్య రూపురేఖలను దిద్దిన వారిలో సిసెరో, పాంపే, క్రాసస్ ముఖ్యులు కాగా రోమ్ సామ్రాజ్యానికి రాజు కంటే దైవం ముఖ్యమని భావించినవాడు, రోమా ప్రజల ప్రేమను చూరగొన్నవాడు సీజర్. దైవిక కుటుంబానికి వారసులుగా పిలువబడే రయస్ జూలియస్, అరెలియా దంపతులకు క్రీ.పూ. 100వ సం॥లో సీజర్ జన్మించాడు. సీజర్ పూర్వీకులంతా సెనేట్ సభ్యులుగా, న్యాయమూర్తులుగా రాజకీయాలలో పేరొందినవారు.

ప్రజాస్వామ్యవాదులకు రాజు కంటే దైవం ముఖ్యమనే సీజర్ నినాదం ఎంతో ఊరట నిచ్చింది. అతడి చట్టాలను గౌరవిస్తామని ప్రజలు వాగ్దానం చేశారు. రోమ్ సామ్రాజ్య ప్రజలే అతనికి రక్షకులు. కానీ సెనేటర్లు జూలియస్ సీజర్‌ను హత్య చేయడానికి పథకం ఆలోచించారు. ఇది క్రీ.పూ. 44లో ప్రారంభమయింది. సెనేటర్లు పది మందిలో 9 మంది తనకు సహచరులు మరియు అతడి దయకు పాత్రులైనవారు. మార్కస్ బ్రూటస్ నిజాయితీ పరుడు, సీజర్‌కు నిజమైన నమ్మకపాత్రుడు. ఆంటోని మంచి స్నేహితుడు. కుట్రదారులలో ట్రెబోనియస్, డెసిమస్ కాసియస్ ముఖ్యులు. సీజర్‌ను అంతమొందించాలంటే అంతర్ వలయాన్ని ఛేదించాలి. అది అంత సులువైన పని కాదు. బ్రూటస్, ఆంటోని సీజర్ కోసం ప్రాణాన్నైనా ఇస్తారు. కానీ సెనేటర్లు వారి హృదయాలలో వ్యతిరేక బీజాలు నాటారు. అవి సీజర్‌ను అంతమొందించేంతగా ఎదిగాయి. మార్చి నెల 15వ తేదీ సెనేట్ సమావేశం ఏర్పాటు చేశారు. సీజర్ వేదికపైకి వచ్చాడు. కాసియస్ వెనుక నుండి సీజర్ కంఠంలో కత్తి దించగా, టులియస్ సింబర్ భుజాన్ని కత్తితో గాయపరిచాడు. ఇంతలో గుండెల్లో మరో కత్తి పోటు. భారంగా తన కనురెప్పలనెత్తి సీజర్ ఎవరా అన్నట్లు చూసాడు. " నువ్వు కూడానా బ్రూటస్" చివరగా వేసిన సీజర్ కేక. ఇందుకు సాక్ష్యం సుటోవియస్. సీజర్ రోమ్ సామ్రాజ్యాన్ని పునర్నిర్మించాలనుకోగా అది పూర్తి కావాలంటే అతని మరణం ముఖ్యం అని రాజకీయంగా వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.

"మన జనమంతయు నశింపకుండునట్లు ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ఉపయుక్తము." (యోహాను 11:50) ప్రధాన యాజకునిగా క్రీ.శ. 18 నుండి 36 వరకు అంటే 18 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవం ఉన్న కైఫా ఈ మాటలు మహాసభలో పలికాడు. ఆరోజు నుండి యూదులు యేసును చంపడానికి ఆలోచించడం మొదలు పెట్టారు. దేవుని కుమారుడనని చెప్పుకున్నాడు కాబట్టి ధర్మశాస్త్రాన్ని ఆధారం చేసుకొని (లేవి 24:16) ధర్మశాస్త్ర నియమం చొప్పున యేసును చంపాలని కోరారు. యూదుల రాజని ప్రకటించుకున్నాడు కాబట్టి రాజైన కైజరుకు వ్యతిరేకి అని తేల్చి రాజద్రోహిగా ముద్రవేసి సంహరించాలని పూనుకున్నారు. ఈ కుట్ర అంతటికీ ప్రారంభం ముప్పై వెండి నాణాలకు యూదా అమ్ముడు పోవడం. మూడున్నర సంవత్సరాలు ఆయనతో బస చేసి, ఆయన అడుగుల్లో అడుగులు వేసుకుంటూ వెంబడించి, పరలోక మర్మాలు ఆయన ఒడిలో నేర్చుకుని, స్వీకరించడానికి సంకేతాన్ని, అప్పగించటానికి మార్చిన యూదా ఒక వైపైతే, స్వస్థతను రుచి చూచి, ఐదు రొట్టెలు రెండు చేపల సమృద్ధిని కన్నులారా చూచిన యూదుల కేకలు ఒకవైపు. గాయాల సంగతి ఏమో గాని నరహంతకుడైన బరబ్బను విడుదల చేసి యేసును చంపమన్న కేకలు ఆయనను ఎంత బాధకు గురి చేశాయో.

శుభశుక్రవారంలో పంచగాయాలను, సప్త వాక్కులను గుర్తు చేసుకోవడం ఆనవాయితీగా మారిన దినాల్లో ఉన్న మనం మన జీవితాల ద్వారా గాయాలు మాన్పుతున్నామా లేక గాయాలు రేపుతున్నామా అన్న పరీక్ష ఎంతైన అవసరం. ప్రపంచీకరణ తరంగాలు, న్యాయస్థానాల స్థానభ్రంశం, సామాజిక మాధ్యమాల ఉప్పెన ఘోషలో పడి మనం రేపే క్రీస్తు ప్రభుని గాయాల మాటే మరచాము.

మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను
మన దోషములను బట్టి నలుగగొట్టబడెను
మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను
అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. – యెషయా 53:5

నిశ్శబ్దం అలుముకోక ముందే కారు చీకటి కమ్ముకోక ముందే మేల్కొందాము. మన జీవితాల ద్వారా ఆయనను మహిమ పరుద్దాము.

**– యం. విజయ్ ప్రసాద్**

**April 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS
Publication Trust

# contents

1. జీవిత గమనానికి మార్గ నిర్దేశం
   **(Career Guidance)**
2. యేసు క్రీస్తు పునరుత్థానం
   - చారిత్రాత్మక సత్యం
3. **THE WONDER OF THE GOSPEL**
   **(the cross of Christ )**
4. సద్వాక్యం, సద్భక్తి
5. ఇ.యు విద్యార్థి కెరీర్
6. మత సంస్కరణ ఉద్యమ వేకువ చుక్క
   జాన్ విక్లిఫ్ (1330-1384)
7. పరిశుద్ధ గ్రంథము నందు ఒక
   పాఠ్యభాగ పరిశీలన

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to
Ph. 7386598974/ 8074042465

**TOPICS: April : Career Guidence**
**May : Leadership**
**June: Relevance of UESI in this age**
**July: Prayer, August: Church**

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com



## సాఫ్ట్ కాపీ వచ్చేసింది....!

'విద్యార్థి వెలుగు' ఇ. వర్షన్ మార్చి 2019 సంచికను యు.ఇ.యస్.ఐ. - టి.యస్. రాష్ట్ర కార్యాలయము నందు తేది 12-03-2019న మన రాష్ట్ర యు.ఇ.యస్.ఐ. అధ్యక్షులు సహో. టి. బెంజమిన్ ఫ్రాంక్లిన్ గారు, మన రాష్ట్ర కార్యదర్శి సహో. సుధీర్ కుమార్ గడ్డం గారు ప్రార్థించి విడుదల చేయడం జరిగింది.

సాఫ్ట్ కాపీ సబ్స్క్రిప్షన్ కొరకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించి మీ పేరు, మీ మొబైల్ నెంబరు, మీ ఇ-మెయిల్ ఐడిని ఎడిటర్, 'విద్యార్థి వెలుగు' మొబైల్ నెంబరు (9492813597)కు పంపగలరు.

**సబ్స్క్రిప్షన్ వివరములు**

**కొత్తగా సభ్యత్వము చెల్లించేవారు :**

విద్యార్థులు ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన మొత్తము 150-00 (సాఫ్టకాపీ + హార్డ్ కాపీ)

గ్రాడ్యుయేట్ ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన మొత్తము 300-00 (సాఫ్టకాపీ + హార్డ్ కాపీ)

జీవిత సభ్యత్వము (10 సం॥లు) స్వదేశంలోని వారికి 2000-00 (సాఫ్టకాపీ + హార్డ్ కాపీ)

జీవిత సభ్యత్వము (10 సం॥లు) విదేశంలోని వారికి 2000-00 (సాఫ్టకాపీ మాత్రమే)

**గతములో హార్డ్ కాపీ సభ్యత్వము చెల్లించి, సాఫ్ట్ కాపీ కావలసినవారు చెల్లించవలసిన మొత్తము**

విద్యార్థులు - 50-00,
గ్రాడ్యుయేట్లు - 100-00,
జీవిత సభ్యత్వం కలవారు - 500-00.

**"విద్యార్థి వెలుగు"**
**విద్యార్థి జీవితానికి వెలుగు**

- ఎడిటర్, విద్యార్థి వెలుగు.



# జీవిత గమనానికి మార్గ నిర్దేశం
# (CAREER GUIDANCE)

సాంకేతికత రోజు రోజుకి క్రొత్త పుంతలు త్రొక్కుతుంది. కొన్ని రోజుల క్రితము టచ్ ఫోన్స్ లేదా టచ్ Devices అంటే క్రేజ్ కానీ ఇప్పుడు వాయిస్ తోనే అంతా కంట్రోల్ చేస్తున్నారు like Google Home or Amazon Alexa or Apple Siri Devices. ఉదాహరణకు ఒక ఇంజనీరింగ్ విద్యార్థి నాలుగు సంవత్సరాలలో తన స్టడీస్ పూర్తీ చేసుకొని బయటపడేసరికి తాను ఇంజనీరింగ్ లో నేర్చుకున్నది దాదాపు అవుట్ డేట్ అవుతుంది. వారు చదివిన దానికి, బయట వాడుతున్న సాంకేతికతకు ఏమీ పొంతన ఉండటము లేదు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI) మరియు మెషిన్ లెర్నింగ్ (ML) అనేవి ప్రతి దానిలో వాడుతున్నారు, ఇప్పటి టెక్నాలజీలో ఇదొక క్రొత్త వరవడి, ఈ AI వలన రానున్న రోజులలో ఇప్పుడు ఉన్న దాదాపు 4.5 కోట్ల ఉద్యోగాలు పోతాయని అదే సమయములో 6.5 కోట్ల నూతన ఉద్యోగాలు సృష్టించబడతాయని, కానీ దానికి క్రొత్త నైపుణ్యాలు అవసరము అని ఒక ప్రముఖ సంస్థ వారి సర్వే లో చెప్పింది. ఈలాంటి పరిస్థితులలో మనము ఎంచుకొనే కెరీర్ అనేది చాలా ముఖ్యము, ఇంతకు ముందు రోజులతో పోలిస్తే సరైన కెరీర్ ఎంచుకోవడము అనేది అతి పెద్ద సవాలుగా మారింది. తప్పని సరిగా కెరీర్ మార్గదర్శకత్వము ప్రతి విద్యార్థికి అవసరము, లేకపోతే సమయము అంతా వృధా అయింది అని తరువాత బాధపడవల్సి ఉంటుంది.

**కెరీర్ ని ఎప్పుడు ఎంచుకోవాలి:**

10th class తరువాత మనము తీసుకోనే సబ్జెక్టు ఉదాహరణకు MPC, BiPC, Arts Groups చాలావరకు కెరీర్ ఏ ఏ ఫీల్డ్స్ లో ఉండబోతుందో ఒక అవగాహనకు తీసుకొస్తుంది. కాబట్టి పోస్ట్ మెట్రిక్ లో తీసుకునే నిర్ణయము అనేది చాల ఆలోచనపూర్వకముగా తీసుకోవాలి. విద్యార్థి యొక్క సామర్థ్యము, వారి ఇంటెలిజెన్సు, ఇష్టాయిష్టాలు, బలాలు బలహీనతలు తప్పకుండ పరిగణలోకి తీసుకొని కోర్స్ ఎంచుకోవాలి. చాలాసార్లు తల్లిదండ్రుల లేక పెద్దవారు వారి ఇష్టాలను బట్టి, పిల్లల సామర్థ్యమును పట్టించుకోకుండా వారిమీద రుద్దే ప్రమాదం వుంది దాని ఫలితము తరువాత కనిపించినప్పుడు బాధపడితే ప్రయోజనము ఉండదు. కాకపోతే పెద్దవారిగా ఉన్న వారి నుండి కోర్సుల గురించి, అవి తీసుకుంటే వుండే కెరీర్ అవకాశములను గురించి అంటే ఎంత వరకు చదవవచ్చు, ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి తెలిసి కొని అవసరమైతే ఆయా ఫీల్డ్స్ లో అనుభవము ఉన్నవారి వద్దకు వెళ్లి గైడెన్స్ తీసుకోవాలి.

చాలామంది విద్యార్థులు అనేక కారణాలను బట్టి వారికి తెలియకుండానే ఆయా కోర్సులలో చేరిపోతున్నారు లేక మనకు పరిచయము అయ్యేసరికి ఇంటర్మీడియట్ లేక డిగ్రీ చదువుతున్నారు. వీరిని గమనిస్తే చాల వరకు కెరీర్ గురించి కనీస అవగాహన లేకుండ వుంటున్నారు. చూస్తూ ఉండగానే మూడు లేక నాలుగు సంవత్సరములు గడిచిపోతున్నాయి, కాలేజీ / క్యాంపస్ నుండి బయటపడుతున్నారు. అప్పుడు కానీ కెరీర్‌లో ఏమి చెయ్యాలా అని ఆలోచిస్తున్నారు, ఎంత బాధాకరం. దేవుని తెలుసుకున్నాక ప్రతి విద్యార్థి చేయవలసిన మొదటి పని, నాపట్ల ఆయన చిత్తము ఏమి అయివున్నది అని, దేవుడు నన్ను ఎలా ఉండాలి అని కోరుకుంటున్నాడు, కెరీర్ లో ఎక్కడ ఉండాలి అని ఆయన ఉద్దేశమై వున్నది అని తప్పకుండ ఆలోచించి, దగ్గరలో ఉన్న Graduate తో

కూర్చుని గైడెన్స్ తీసుకోవడము అన్నది అత్యవసరము, దానికి తగినట్లుగా ప్రణాళిక చేసుకోవాలి.

**ఇంకా చదవాలా లేక ఉద్యోగము చూసుకోవాలా? :**

ఒకసారి Campus నుండి బయటపడిన తరువాత ప్రతి విద్యార్థికి ఉండే గందరగోళము ఇంకా చదవాలా లేక ఉద్యోగమా ? అని ఒకవేళ ఇంటి దగ్గరవాళ్ళ మన నుండి అప్పుడే ఆర్థికపరమైన తోడ్పాటు కోరుకోకపోతే తప్పకుండ ఇంకా చదవడము అనేది మంచి కెరీర్ ఆప్షన్. ఇంటిలో ఆర్థికంగా సపోర్ట్ చేయలేకపోతే ఎడ్యుకేషన్ లోన్ తీసుకొని అయినా స్టడీస్ చేయవచ్చు, దాదాపుగా అన్ని బ్యాంక్స్ ఎడ్యుకేషన్ లోన్స్ ఇస్తున్నాయి, ఉద్యోగము వచ్చాక లోన్ తీర్చవచ్చును. దీనికోసం ముందు నుండే పీజీ లేదా ఆయా ప్రవేశ పరీక్ష కోసము సిద్ధపడాలి లేకపోతే అనవసరమగ సమయము వ్యర్ధముగా పోతుంది.

కొన్ని సార్లు కాలేజీలో ప్రాంగణ నియామకాలు జరుగుతూ ఉంటాయి. మన విద్యార్థులు చాల మంది దీనిని నిర్లక్ష్యము చేస్తారు. చాలామందికి బెరుకు ఉంటుంది, నాకు ఎలాగూ రాదు అనే భావన ఉంటుంది, అది మనకు కాదులే అనుకొంటున్నారు, అందుకని ఇంకా చదువుతా అని లేక టీచింగ్ ఇష్టమని చెప్పుకుంటారు, ఆలా అని పీజీ లేక ఆయా ప్రవేశ పరీక్షకు శ్రద్ధతోను సిద్ధపడరు కూడా. ఇక్కడ ముఖ్యముగా గుర్తుపెట్టుకోవాలిసింది క్యాంపస్ లో ఐతే ఒక 500 లేదా 1000 అభ్యర్థులతో పోటీ పడతాము కానీ అదే ఉద్యోగము కోసం బయట నుండి ఐతే దాదాపుగా వేలు లేక లక్షమందితో పోటీపడవలసి వస్తుంది. కాబట్టి అవకాశము ఉంటే క్యాంపస్ జాబ్‌ని సంపాదించడం అనేది తప్పకుండ కెరీర్ లో ఉండవలసిన గోల్. ఎన్నో బైబిల్ స్టడీస్ లో గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనే మనకి, వ్రాత పరీక్షలో నెగ్గితే, తప్పకుండ ఉద్యోగము రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**అభ్యర్థి నుండి కంపెనీలు కోరుకుంటున్నది ఏంటి:**

చాలామంది విద్యార్థులు చదువులు ముగించాక కెరీర్ గురించి ఆలోచన మొదలు పెడుతుంటారు కానీ అకడమిక్ మార్కులు చూసుకుంటే 50% ఆలా ఉంటున్నాయి, కానీ ఇప్పుడు కంపెనీస్ 10th నుండి అకడమిక్స్ ఎలా ఉన్నాయని చూస్తున్నారు. అన్ని సగటున 65% నుండి 70% అకాడెమిక్స్ ఉండాలని చూస్తున్నాయి. కనుక మొత్తము చదువు అయ్యాక ఇంకేమి చేయగలరు ? అందుకని విద్యార్హతతో సంబంధము లేకుండా ఎదో ఒక ఉద్యోగములో చేరుతుంటారు. దాని వలన అప్పటి ఆర్థిక అవసరాలు తీరవచ్చు గాని ఆ అనుభవము వారి కెరీర్‌లో ఏమాత్రము ఉపయోగపడక అయోమయములోను, ప్రశ్నార్థకంలోనూ ఉన్న మన EU విద్యార్థులు ఎంతో మంది వున్నారు. కాబట్టి ఒక విద్యార్థి కెరీర్ లో మంచి ప్రారంభము ఉండాలి అంటే మంచి అకాడెమిక్స్ అనేవి మొట్టమొదటి మరియు అతి ప్రాముఖ్యమైన మెట్టు అని గుర్తుపెట్టుకోవాలి. మొదటి సంవత్సరమునుండే బాగా చదవాలి, జీవము కలిగిన దేవుని తెలియని ఎంతో మంది చదువులలో మంచి ప్రదర్శన చేస్తుంటే మరి ఆ గొప్ప దేవుడు మనకు సహాయముగా వున్నప్పుడు (యాకోబు 1:12 ) మనము ఇంకెంత బాగా చదవవచ్చును. కానీ మన పిల్లల్లో దేవుని తెలుసుకున్నాక చదువుపట్ల ఒకరకమైన నిర్లక్ష్యము, బద్ధకం, ఆసక్తి లేకపోవడము వారిని గందరగోళ పరిస్థితులలో నిలబెడుతుంది. ఓ విద్యార్థి! నీకు కెరీర్ లో మంచి అవకాశాలు ఉండాలి అంటే తప్పకుండ కష్టపడి బాగా చదివి దేవుని మహిమపరచాలి.

ఫలానా కెరీర్ లో ఉండాలి అని ఇష్టము ఉంటే చాలదు దానికి కావలిసిన కనీస అర్హతలు మరియు నైపుణ్యాలు ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. ఉదాహరణకు నాకు మంచి Software ఉద్యోగము కావాలని ఉండవచ్చు కానీ కనీసము ఒక్క ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ లో అన్న ప్రావీణ్యము లేకపోతే అది కష్టతరమైన కెరీర్ గోల్ అవుతుంది. అలానే IAS/IPS/Civil Servant కావాలని ఉండవచ్చు కానీ దానికి కావలిసిన జ్ఞానము, సామర్థ్యము, పట్టుదల, ఓపిక ఉన్నదా లేదా అని ఆ విద్యార్థి బేరీజు వేసుకొని ఆ కెరీర్ మార్గములోకి వెళ్ళాలి. ఆలా చేయకపోతే చివరికి నిరాశ, నిస్పృహతో డిప్రెషన్లోకి వెళ్తాము.

**ప్రభుత్వ ఉద్యోగమా లేక ప్రైవేట్ ఉద్యోగమా :**

మన రాష్ట్రములో చాలా ప్రభుత్వఉద్యోగాల ప్రకటనలు వస్తున్నాయి, వాటికి తగిన విధముగా అవసరమైతే కోచింగ్ తీసుకొని సిద్ధపడటము మంచిది, ఒకవేళ నోటిఫికేషన్ ఆలస్యము అవుతుంటే దాని గురించి ఎదురు చూస్తూ సమయమును వృథా చేయక స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకోవాలి, వీలైతే ప్రైవేట్ ఉద్యోగము చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధపడటం కొనసాగించాలి. మనము చేరిన ఉద్యోగములో అది ప్రభుత్వ కానీ ప్రైవేట్ కానీ ఎప్పటికప్పుడు క్రొత్తగా నేర్చుకోవడానికి అవకాశము లేకపోతే అది మన కెరీర్ కి మంచిది కాదు అని గుర్తుపెట్టుకోవాలి. మనం చేసే ఉద్యోగములో ఒక్క జీతము వస్తే సరిపోదు, చేసే పని మనకు సంతృప్తి నిచ్చేదిగా ఉండాలి అప్పుడే మనము మన కెరీర్ జీవితాన్ని ఆస్వాదిస్తాము అని గుర్తు పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**అంకుర (StartUp) సంస్థను మొదలు పెట్టవచ్చా:**

దేవుడు మనలను ఏదయినా సొంత వ్యాపారము లేక అంకుర సంస్థను మొదలు పెట్టడానికి ప్రోత్సహిస్తుంటే తప్పకుండ ముందుకు వెళ్ళడము మంచిదే కానీ దానికి చాలా గ్రౌండ్ వర్క్ చేయాలి, పట్టుదల ఉండాలి, ఓపికగా కనిపెట్టే సమయము మరియు వనరులు ఉండాలి. మనము చేయబోయే పనికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఒప్పించగలిగితే ప్రభుత్వము నుండి కూడా కొంత సహకారము అందుతుంది, బ్యాంక్స్ కూడా లోన్స్ ఇస్తాయి. విద్యార్థినులకు / స్త్రీలకు ఇక్కడ మంచి అవకాశము ఉన్నది, మరింత ఎక్కువ ప్రోత్సాహకం దొరుకుతుంది. మన EU విద్యార్థులు కూడా ఈ విషయములో ముందుకు రావాలి. తద్వారా దేవునికి ఈ శాఖలో కూడా మహిమతేవాలి. కానీ ఒక్క హెచ్చరిక, దాదాపుగా 100 అంకుర సంస్థలు ప్రారంభమైతే దానిలో ఏ ఒక్క సంస్థ మాత్రమే విజయాన్ని చూస్తుంది అని మాత్రము గుర్తు పెట్టుకోవాలి.

**కెరీర్‌లో కీలకమైన సమయం ఏది:**

చదువు అయ్యాక ఒకటి లేదా రెండు సంవత్సరములు కెరీర్ లో స్థిరపడేందుకు చాలా ప్రాముఖ్యమైనవి. Fresher అనే TAG line ఉంటుంది, it is like a sweet spot in career life. అలాగే ఈ మొదటి సంవత్సరాలలో నేర్చుకునేది జీవితాంతము ఉపయోగపడుతుంది, కాబట్టి మంచి పునాది వేసుకొనే సమయమిది. చాలామంది విద్యార్థులు దానిని గమనించక ఆ రెండు సంవత్సరాలను వృధా చేస్తారు. ఆ తరువాత ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి కూడా అవకాశము కోల్పోతారు. ఆలా ఎవరైనా lock అయివుంటే, మరల గాడిలో పడాలంటే ఏదైనా Further కోర్స్ చదివి మరల Fresherగా కెరీర్ స్టార్ట్ చేయడానికి అవకాశము ఉంటుంది లేదా ప్రొఫెషనల్ కోర్స్ ఏదైనా చేసి కూడా ప్రయత్నం చేయవచ్చు. ఇప్పుడు ప్రభుత్వము కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్స్‌లు నిర్వహించి ఉచిత శిక్షణ మరియు అన్ని సదుపాయాలు కూడా ఉచితముగా ఇస్తుంది, దాన్ని తప్పకుండ ఉపయోగించుకోవచ్చు.
వీలైతే వారే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కూడా చూపిస్తున్నారు.

ఇప్పుడున్న పరిస్థితులలో కంపెనీలు ఒక్క అకాడమిక్ మార్కులే కాకుండా వేరే ఏమైనా ప్రాజెక్ట్స్ లేక ప్రోగ్రామింగ్ లేక ప్రత్యేకమైన నైపుణ్యాలు పెంచుకోడానికి ప్రయత్నాలు చేసారా అని చూస్తున్నాయి. ఆలా చేసిన వారిని మంచి మంచి packages ఇచ్చి తీసుకుంటున్నారు. AI మరియు ML యుగములో ఉన్న ఇప్పటి విద్యార్థులకు ఇది తప్పకుండ ఆలోచించవలసిన అంశము. నైపుణ్యాలకే పెద్ద పీట వేసే రోజులు ఇవి అని గుర్తు పెట్టుకోవాలి.

**కెరీర్‌ని ఎంచుకొనే విషయములో సాదారణముగా జరిగే తప్పిదాలు:**

- చాలా మంది అదే చేస్తున్నారు, మిత్రులు అదే ఎంచుకున్నారు, బంధువులు అదే చెప్తున్నారు అని
- ఫలానా కెరీర్ కి కావలసిని సామర్ధ్యము కానీ సరైన నైపుణ్యము కానీ లేకుండానే
- తల్లిదండ్రుల అభిలాష మేరకు
- దానికున్న Glamour ని బట్టి
- ఫలానా Streamకి అంత భవిష్యత్తు లేదు అని తెలిసినా కూడా చాల ఇష్టమని భావోద్వేగముగా తీసుకోవడము
- కావలిసినంత భౌతికపరమైన శక్తి లేకున్నా, ఓపిక లేకున్నా

పైన చెప్పినట్లుగా మనము కెరీర్ ని ఎంచుకుంటే, అంతా చదువు అయ్యాక తప్పిదము తెలుసుకుంటాము, కానీ అప్పటివరకు పడిన శ్రమ మరియు సమయము తిరిగిరావు కాబట్టి ఎంచుకునేటప్పుడే తగిన జాగ్రత్త తీసుకోవాలి.

**కెరీర్ అవకాశాలు :**

మనము కెరీర్‌ని ఎంచుకొనేటప్పుడు మనకంటే ముందు దేవుడు మన గురించి ఎంతో ఆలోచించి, మనకోసము ఒక మంచి పనిని సిద్ధపరచాడని, దేని విషయములోను మనము ఆందోళన చెందక ప్రార్థనా పూర్వకముగా అనుభవజ్ఞులైన మన గ్రాడ్యుయేట్స్ వద్ద సలహా తీసుకొని ముందుకు వెళ్ళాలి. దేవుని మహిమ పరచడానికి ఈ క్రింద ఉన్న కొన్ని అవకాశాలను చూడవచ్చు.

ప్రజలకు, ముఖ్యముగా పేదరికంలో ఉన్నవారికి ఉపయోగపడే విధముగా నిర్ణయాలు తీసుకోగలిగే ఏ ఉద్యోగములోనైనా విశ్వాసులు ఉండాలి. అప్పుడు ఆయన కొరకు నిలబడి మంచి సాక్ష్యాన్ని లేవనెత్తవచ్చు.

- మన ఇయు విద్యార్థులు తప్పకుండ ప్రభుత్వ అడ్మినిస్ట్రేటివ్ జాబ్స్‌లోకి ప్రవేశించాలి.
- సివిల్ సర్వెంట్స్‌గా అంటే IAS, IPS, IRS, etc.
- గ్రూప్ 1, 2, 3 ఆఫీసర్స్‌గా ఎదగాలి.
- SSC (స్టాఫ్ సెలక్షన్ కమిషన్) సంబంధించిన ఉద్యోగాలలో చేరాలి.
- ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉండాలి.
- న్యాయవాద వృత్తిలో, పోలీస్ వృత్తిలో, తప్పకుండ విశ్వాసులు ఉంటే అన్యాయము జరిగే వారికి న్యాయము చేయటానికి సహాయపడవచ్చు.

- దేవుని నడిపింపు ఉంటే రాజకీయాలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలి.
- మంచి ప్రొఫెసర్ లేక టీచర్‌గా ఉండి అనేక మంది విలువలతో కూడిన విద్యార్థులను లేవనెత్తాలి.
- బ్యాంకింగ్ విభాగాలలో ఉండాలి.
- తప్పకుండ IT లో కూడా మన ప్రభావము చూపాలి.

ఏది ఏమయినా మనము ఎంచుకునే కెరీర్, ఆయన పనికి సమయము ఇవ్వడానికి వీలుగా వుండేదిగా చూసుకోవాలి, గాని మొత్తము పనిలోనే పడి దేవుని మర్చిపోయే స్థితికి తీసుకువెళ్ళేదిగా ఉండకూడదు.

**కెరీర్ గురించి దేవుని వాక్యము ఏమి చెప్తుంది:**

బైబిలు లో అనేకమంది దైవజనులు దేవుడు వారికిచ్చిన పనిలో లేక మరో మాటలో చెప్పాలంటే వారి కెరీర్ ద్వారా ఆయనను మహిమ పరచారు. జోసెఫ్, డేనియల్, ఎస్తేర్, నెహెమ్యా మరియు అనేకమంది వారు చేస్తున్న పనిలో దేవుని చూపించారు. మొదటి నుండి కూడా వారు చాలా కష్టపడినట్లు, వారి పరిస్థితి ఏమైనా ఆయన కొరకు బలముగా నిలబడినట్లు చూస్తాము. వారి విషయములో దేవుని పనికి అదేవిధముగా ఈ లోకపరముగా ఇవ్వబడిన భాద్యతలకు ఎంతో చక్కటి సమతుల్యత చూడగలము. వీరందరూ ఎంతో ప్రాభవం చూపే మంచి మంచి స్థానాలలో ఉండి దేవునికి మహిమ తెచ్చినట్లుగా చూస్తాము. ఇప్పటి తరము వారుకూడా అలాంటి స్థానాలలోకి వెళ్లి దేవుని మహిమ పరచవచ్చును కానీ మనకు ఎదో ఒక ఉద్యోగము ఉంటే చాలులే అన్నట్లే ఉన్నాము. విద్యార్థులముగా మనకు కూడా రెండే భాద్యతలు, ఒకటి చదువు మరియు ఆయన పరిచర్య. చాలామంది దేవుని తెలుసుకున్న తరువాత చదువును నిర్లక్ష్యం చేస్తున్నారు తద్వారా వారికి నష్టము మరియు దేవుని నామానికి అవమానము. కాబట్టి ఒక విశ్వాస విద్యార్థి తన సమయమును చదవడానికి గాని లేక దేవుని పనికి గాని వాడుతూ వుండాలి ఈ రెండుకాక మరిదేనికైనా సమయము వెచ్చిస్తుంటే చివరికి అది అకడమిక్ మార్కుల మీద అదేవిధముగా కెరీర్ పై తీవ్ర నష్టము కలిగిస్తుంది అని గుర్తు పెట్టుకోవాలి. అలాగే చదువులోనూ మరియు పరిచర్య లోను సమతుల్యత చూపాలి.

**అనుకున్న కెరీర్‌లో ప్రవేశించినపుడు :**

దేవుడు ప్రేమించి కృప చూపించి ఇచ్చిన ఉద్యోగములో తప్పకుండ మనుషులను సంతోషపెట్టడానికి కాకుండా

- దేవుని కోసము పని చేయాలి (కొలస్సీ 3:23)
- కష్టపడి పని చేయాలి (సామెతలు 18:8)



- నీతిగాను, నమ్మకముగాను పనిచేయాలి (మత్తయి 25:23)
- ప్రార్థనాపూర్వకముగా ఉండాలి (ఫిలిప్పి 4:6)
- సాక్ష్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

కెరీర్ మొదటి నుండి దేవుడిచ్చిన రాబడిలో నమ్మకముగా దేవునికి ఇవ్వడము మొదలుపెట్టాలి. దగ్గరలో ఉన్న ఇ.జి.ఎఫ్ సహవాసములో పాల్గొనాలి. కానీ ఈ రోజుల్లో చాలా మంది మన ఇ.యు. విద్యార్థులు ఈ రెండు ప్రాముఖ్యమైన విషయాలలో తప్పిపోతున్నారు. చివరకు దేవునికే దూరమైపోతున్నారు.

**ముగింపు :**

చివరిగా ఒక మాట, ఔట్‌రీచ్‌లో బైబిలు స్టడీస్ పెట్టాలి, MPCలు క్రమము తప్పకుండ జరగాలి, ప్రేయర్ వాక్స్ జరగాలి అని ఇద్దరు ముగ్గురూ EU విద్యార్థులు కలిసినపుడు ఎంత తీవ్రముగా ఆలోచిస్తారో, సంభాషిస్తారో అలానే కెరీర్‌లోను నేను ఇలా ఉండాలి అని దేవుడు నన్ను ప్రేరేపిస్తున్నాడు, ఆయన చిత్తము ఇది నా కెరీర్ పట్ల అని విద్యార్థిదశ నుండే మనకు స్పష్టత రావాలి. తగిన ప్రణాళిక కలిగి ఉండాలి. తోటి విశ్వాసులతో మీ కెరీర్ గోల్స్ పంచుకొని ప్రార్థన చేయాలి. మన గ్రాడ్యుయేట్స్‌తో ఒక్క పరిచర్య గురించే కాకుండా చదువు గురించి కెరీర్ గురించి చర్చించాలి మరియు వారి గైడెన్స్ తీసుకోవాలి, తద్వారా సరైన కెరీర్ గోల్ ఎంచుకోవడము తప్పక అవసరము. ఎఫెసీ 2:10 లో చెప్పినట్లుగా దేవాది దేవుడు మనకు ఇవ్వబడిన పనిని సంపూర్ణముగా చేయుటకు కావలిసిన జ్ఞానము, వనరులు సమకూర్చినాడు అని మర్చిపోవద్దు. దేనిగురించి చింతించక కనీసము ఇప్పటినుండి అయినా సమయమును వృధాగా పోనివ్వక ఆసక్తితో కష్ట పడాలి. మన పరిచర్య స్థాపకుడైన Prof. ఇనాక్ గారిని అకర్షించిన దేవుని వాక్యము మత్తయి 6:33 చెప్పినట్లు మొదట ఆయన రాజ్యమును నీతిని వెదుకుతూ ఆసక్తితో పని చేద్దాము తద్వారా మిగిలినవన్నీ సమకూర్చబడతాయి.

– దాసరి అనీల్ కుమార్,
ట్రెజరర్, యు.ఇ.యస్.ఐ.–టి.యస్



# యేసు క్రీస్తు పునరుత్థానం – చారిత్రాత్మక సత్యం

"Christianity is in it's very essence a resurrection religion. The concept of resurrection lies at it's heart. If you remove it, Christianity is destroyed" - John.R.W.Stott

పునరుత్థాన సిద్ధాంతమే క్రొత్త నిబంధనకు పునాది. క్రొత్త నిబంధనలో పునరుత్థానాన్ని గురించిన ప్రస్తావన 104 సార్లు రాసి ఉంది.

“దేవుడు యేసుని మృతులలో నుండి లేపాడన్న వాస్తవం మీదే క్రైస్తవ్యం నిలిచిఉండడం లేదా కుప్పకూలిపోవడం ఆధారపడి ఉంది. క్రొత్త నిబంధనలో ఏ విశ్వాసం కూడా మొదట పునరుత్థానాన్ని పరిగణలోనికి తీసుకోకుండా ప్రారంభం కాదు” అంటాడు జె.మోల్ట్ మాన్ అనే జర్మన్ వేదాంతి.

యేసు పునరుత్థానం జరగకపోతే “మనం సువార్త ప్రకటించడం వ్యర్థం”, “మన విశ్వాసం నిష్ప్రయోజనం” అని అంటాడు పౌలు భక్తుడు (1 కొరింథీ 15:16-19). తాను చనిపోయి మూడవరోజున మృతులలో నుండి లేస్తానని యేసు ముందుగానే చెప్పాడు (మత్తయి 16: 21). యేసు పునరుత్థానం వాస్తవం కాకపోతే ఆయన సవాళ్ళన్నీ బూటకంగానే మిగిలిపోతాయి. క్రైస్తవ విశ్వాసం కుప్పకూలిపోతుంది (యోహాను 2:17-22, రోమా 1:7).

యేసు పునరుత్థానం చారిత్రాత్మకమైనదేనా? అది నిజంగా జరిగిన సంఘటనా లేక నాస్తికులు విశ్వసిస్తున్నట్లు అది కేవలం కల్పితమా? పురాతత్వ శాస్త్రవేత్తల పరిశోధనలు బైబిల్ చారిత్రాత్మక విశ్వసనీయతతో ఏకీభవిస్తున్నాయి. సువార్తలు, అపోస్తలులకార్యాలలో యేసు జీవితం మరియు మరణాలను గూర్చిన అనేక సాక్ష్యాలను మనకు వివరిస్తాయి.

యూదుల చరిత్రకారుడు జోసిఫస్ ఫ్లావియస్, రోమన్ల చరిత్రకారుడు కొర్నేలియస్ టాసిటస్ మొదలగు వారి రచనలన్నీ యేసు మరణాన్ని చారిత్రాత్మకంగా ధృవీకరిస్తున్నాయి. క్రీస్తు పునరుత్థానం పై పరిశోధనలు జరిపిన ప్రసిద్ధి చెందిన గ్యారీ రాబర్ట్ హబెర్‌మాస్ అను అమెరికా చరిత్రకారుడు పునరుత్థానం పై విమర్శనాత్మక అధ్యయనం చేస్తున్న పండితులు కూడా అంగీకరించే బైబిల్ లోని 12 సంఘటనలతో కూడిన చారిత్రక సత్యాలను రూపొందించాడు.

**విమర్శనాత్మక పండితులు సైతం విశ్వసించే 12 చారిత్రాత్మక సత్యాలు :**

1. సిలువ వేయడం వలననే యేసు మరణించడం
2. తరువాత ఆయనను సమాధి చేయడం
3. యేసు మరణం ఆయన శిష్యులలో నిరాశ కలిగించి నిరీక్షణ కోల్పోయి తమ ప్రభువు చనిపోయాడనే నమ్మకానికి కారణమవ్వడం
4. కొన్ని దినాల తరువాత ఆయన సమాధి ఖాళీగా ఉండడం
5. ఆయన శిష్యులు వాస్తవంగా కొన్ని అనుభవాలకు లోనవ్వడం, వాటిని ఖచ్చితంగా మరణం లోనుండి తిరిగిలేచిన యేసు ప్రత్యక్షతలుగా భావించడం.
6. యేసు తమలో ఒకనిగా కూడా గుర్తించడానికి తిరస్కరించిన పిరికివారు మరియు శ్రమలను బట్టి సందేహపడిన శిష్యులు, ఆయన మరణ, పునరుత్థానాన్ని ప్రకటించేవారుగా ప్రాముఖ్యంగా వారి విశ్వాసం కోసం ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టడానికి సిద్ధమైన వారుగా పరివర్తన చెందడం.
7. ఈ పునరుత్థాన సందేశం తొలిదినాల్లోని సంఘం సువార్త ప్రకటనలో ప్రాముఖ్యమైన భాగమవ్వడం
8. ఏ నగరంలో అయితే ఆయన్ని చంపి, సమాధి చేశారో అదే నగరమైన యెరూషలేములో ఈ సందేశాన్ని ప్రకటించడం.
9. సంఘం ఆవిర్భవించడం.

10. ఆదివారాన్ని ప్రత్యేక అరాధనా దినంగా భావించడం
11. సందేహపరుడైన యేసు సహోదరుడు యాకోబు, పునరుత్థానుడైన యేసును చూశానని నమ్మకంతో విశ్వాసిగా మారిపోవడం
12. కొద్ది సంవత్సరాలలోనే క్రైస్తవ విరోధి అయన పౌలు కూడా యేసును చూశానన్న అనుభవంతో క్రైస్తవ విశ్వాసిగా మారిపోవడం

క్రీస్తు పునరుత్థానాన్ని తిరస్కరించేవారు పైన పేర్కొన్న చారిత్రక సత్యాలన్నిటినీ వివరించగలిగే ప్రత్యమ్నాయ సిద్ధాంతాన్ని సమకుర్చాలి, దానికి మొదటి శతాబ్దపు నమ్మదగిన చారిత్రక ఆధారాన్ని కూడా అందించాలి. కాని ఈ 2000 సంవత్సరాల కాలంలో అలాంటి ఏ సిద్ధాంతం కూడా సఫలమవ్వలేదు.

**యేసు పునరుత్థానానికి రుజువులు:**

♦ **ఖాళీ సమాధి :**

మత్తయి 28:6 "ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు: రండి ప్రభువు పండుకొనిన స్థలము చూడుడి"

లూకా 24:3 "సమాధియందు ఉంచిన రాయి దొర్లింపబడుట చూచి లోపలికి వెళ్ళిరి గాని ప్రభువైన యేసు దేహము వారికి కనపడలేదు."

♦ **దేవదూతల సాక్ష్యం :**

మత్తయి 28:5-6, లూకా 24:5-7 "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచి యున్నాడు. ఆయన ఇంక గలిలయలో ఉండినప్పుడు, మనుష్య కుమారుడు పాపిష్టులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ దినమందు లేవవలసి యున్నదని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడి"

♦ **స్త్రీలు మరియు శిష్యుల సాక్ష్యం :**

పునరుత్థానం తరువాత ఆయనతో మాట్లాడినవారు పేతురు, మరియ, క్లెయొపా, తోమా. ఈ విషయాన్ని మత్తయి 28, లూకా24, యోహాను 20,21 అధ్యాయాలలో మనం చూడవచ్చు.

♦ పునరుత్థానం తరువాత యేసు ఆహార పానీయాలు తీసుకున్నాడు. ఆయన తన స్నేహితులకు తన గాయాలను చూపించాడు

♦ ఒకేసారి ఆయనను 500 మంది చూశారు. "అటు పిమ్మట అయిదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనపడెను". (1 కొరింథీ 15:6)

♦ స్తెఫను చనిపోయేటప్పుడు అతనికి యేసు ప్రత్యక్షమైనాడు. "ఆకాశము తెరువబడుటయు, మనుష్య కుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచెను". (అ.కా. 7:56 )

♦ దమస్కు మార్గంలో పౌలుకు ప్రత్యక్షమైనాడు, "ప్రభువా, నీవెవడవని అతడడుగగా ఆయన – నేను నీవు హింసించుచున్న యేసును ..." అన్నాడు. (అ.కా 9:5)

♦ ఆయన సజీవుడై వున్న రక్షకుడనే లక్షలాది మంది సాక్ష్యం ఆయన పునరుత్థానాన్ని నిరూపిస్తుంది.

♦ ఇంకా అనేకమైన పొరబాట్లు లేని రుజువులున్నాయి. (అ.కా 1:3)

క్రీస్తు పునరుత్థానాన్ని తిరస్కరించి, ఈ సంఘటనని కేవలం సహజమైన సంఘటనగా నిరూపించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. వారి వాదనలలో కొన్ని

✦ **తప్పుడు సమాధి సిద్ధాంతం :**

తెల్లవారకముందే యేసు సమాధిని దర్శించటానికి వెళ్ళిన స్త్రీలు చీకటిగా ఉండడాన్ని బట్టి సరైన సమాధిని యేసు సమాధిగా గుర్తించలేక వేరొక సమాధిని యేసు సమాధిగా భావించి, అది ఖాళీగా ఉండటాన్ని బట్టి ఆయన పునరుత్థానుడయ్యాడని వారు పొరబడి ఉండి ఉంటారు అనేది ఒక వాదన. మగ్ధలేనే మరియ మరియు యేసు తల్లియైన మరియ తెల్లవారుతుండగా వచ్చారు. వారితో పాటు మరికొందరు స్త్రీలను తీసుకువచ్చారు. మగ్దలేనే మరియ తప్పుడు సమాధికి వెళ్లి ఉంటే తిరిగి వచ్చినప్పుడు యేసు తనను కలిసేవరకూ అక్కడ తచ్చట్లాడుతూ ఉండి ఉండేది కాదు.

✦ **భ్రమ సిద్ధాంతం :**

శిష్యులు యేసును చూడాలనుకున్నారు. ఆయన లేచాడనుకొన్నారు. ఆయున్ను చూశామని ఊహించుకున్నారు. అందుకే ఆయన లేచినట్టు భ్రమపడ్డారు అనేది మరొక వాదం.


శిష్యులు అపనమ్మకంలో మునిగిపోయి, ఆయనను చూసినా ఆయన వచ్చాడని నమ్మలేకపోయారని లేఖనం చెబుతుంది. తోమా అయితే ఆయనను తాకిగాని నమ్మలేకపోయాడు. శిష్యులకు విశ్వాసం లేక నమ్మలేకపోయారు. అందుకు యేసు వారిని గద్దించాడు. (లూకా 24:25)

✦ **భూత సిద్ధాంతం :**

శిష్యులు యేసును చూసి అది భూతమని అనుకున్నారు కనుక ఆయన శరీరంతో లేవలేదు అని మరికొందరి వాదన. భూతానికి మాంసం గానీ, ఎముకలు గానీ ఉండవు. అది తినదు,తాగదు లూకా 24:39,43.

✦ **మూర్ఛ సిద్ధాంతం :**

యేసు ప్రభువు సిలువ మీద చనిపోలేదని కేవలం



స్పృహ తప్పాడనీ అంటారు. ఈ అభిప్రాయాన్ని ఉద్ఘాటించేవారు. ఆ తరువాత సమాధిలో పునరుజ్జీవం పొంది, శిష్యులకు తనను తాను కనబరచుకున్నాడని నమ్మించడానికి ప్రయత్నిస్తారు. ఇది పూర్తిగా వక్రమైనది. దేహాన్ని దించే సమయంలో సైనికుడు ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడవగా రక్తము, నీళ్ళు కారాయి. ఇది జరిగినప్పుడు శతాధిపతి అక్కడే ఉన్నాడు. ఆ తరువాత యోసేపు, నీకొదేము ఆయన దేహాన్ని దించి నారబట్టలతో చుట్టి కొత్త సమాధిలో పెట్టారు. రోమా సైనికులు అడ్డుగా పెద్ద రాయిని ఉంచారు. సామాన్య మానవుడు దానిని తొలిగించుట అసాధ్యం.

✦ **కుట్ర సిద్ధాంతం :**

యేసు పునరుత్థానమవ్వకుండానే ఆయన శవాన్ని దొంగిలించి లేచాడనే ప్రచారం చేశారు అనే సిద్ధాంతం.

ప్రాణాల్ని చేతబట్టుకొని పిరికిపందల్లా పారిపోయిన శిష్యులు రోమా ప్రభుత్వానికి, యూదా మత పెద్దలకు వ్యతిరేకంగా కుట్ర చేయగలరా? వాళ్ళ చేత రోమా ప్రభుత్వం లేదా యూదులు నిజం చెప్పించలేరా?

క్రీస్తు మరణం జరిగిన వెంటనే శిష్యులు పునరుత్థానాన్ని ప్రకటించారంటే అది కల్పిత గాథ అయ్యే అవకాశమే లేదు. చరిత్ర రచనలో కీలక అంశాలైన (1) ప్రత్యక్ష సాక్షుల సమాచారం (2) జరిగిన సంఘటనకు సమీపంగా ఉన్న సాక్ష్యాలు యేసు పునరుత్థాన విషయంలో అందుబాటులో ఉన్నాయి కాబట్టి క్రీస్తు పునరుత్థానం చారిత్రాత్మక సత్యంగా పేర్కొనవచ్చు.


పునరుత్థానాన్ని ప్రస్తావించకుండా యేసు ఎన్నడూ తన మరణం విషయం చెప్పలేదు. ముందున్న పునరుత్థానాన్ని ఒక "సూచనగా" వర్ణించాడాయన. రోమ్ వారికి తాను రాసిన పత్రిక ఆరంభంలో పౌలు "ఆయన చనిపోయిన వారిలో నుండి సజీవంగా లేవడం." ప్రస్తావించాడు. – సహో. వినయ్ కుమార్, హైదరాబాద్

## SHEPHERD CELL, UESI-TS



It was a time of refreshering and renewing to the 16 delegates of The Shepherd Cell Conference held from 14th to 16th March 2019, at UESI TS Study Centre. As prayed and prepared, the sessions went on excellent. In his Keynote address, Bro. Krishnaiah encouraged the delegates from the Theme from Psalm 92 and expounded various provisions, "The Lord made time for HIS people". Valentine Davidar's first day devotion was on 'The greatest commandment' of love from Mark.12:28-31 which was a challenge to the listeners.

Following days he explained the subject 'bearing fruit', various hindrances for bearing fruit from the parable of sower from Mark 12:11-21. He dealt at length about four types of soil and hearts to receive. Other senior graduates Bro. Amardev Prasad, Bro. A S Isaac, Bro.Ashok have dealt with remaining topics. An open session was also initiated to know the views of the delegates on various issues pertaing to senior graduates."As prayed for the health, travel and other needs of delegates, The Lord's presence and HIS guidance was with us". To God be the glory! - **Bro. Sathyanarayana**, Shepherd cell, UESI-TS



# THE WONDER OF THE GOSPEL
## THE CROSS OF CHRIST

**'What would** be your initial reaction if Jesus is born and died in our generation?' Professor of a Bible college asked this interesting question to his students. He was surprised to hear a quick response from the students saying that they would have simply taken a selfie with Jesus carrying the cross and would have shared with friends on face book or whatsApp.

**Cross-of Christ** today has sadly viewed as a symbol of beauty, a symbol of adornment, a symbol on houses, church buildings and on white washed tombs and an old story repeated year after year. No wonder the first century Jews, Greeks and Romans viewed the cross of Christ in similar terms but for the gospel writers and Apostle Paul ,Cross is central to their lives, faith andPreaching.

*"Jews demand miraculous signs and Greeks look for wisdom, but we preach Christ crucified: a stumbling block to Jews and foolishness to Gentiles, I Cor 1:22v"*

**Firstly**, we will explore what cross is to Jews. The death of Jesus on the cross is a scandal to the Jews. The word 'scandal' is defined as an event or occasion that causes public feeling of shock and strong moral disapproval. Jews were always after Jesus demanding miraculous signs. Their understanding of 'Messiah' is of a powerful military ruler who can redeem them from the oppression of the Roman Empire. They did not completely understand the meaning of the scriptural verse ' cursed be the one who hangs on a tree'. For Jews cross is a matter of weakness, defeat and humiliation.

**Secondly**, If cross is a scandal to the Jews it is an absurdity to the Greeks. The word 'absurdity' is defined as event or idea utterly opposed to the reason, illogical and silly. Greeks sought God by reason and they always argued from the first principles. They are unable to understand how God manifests himself in human flesh and die such horrible death and yet save the world. Their gods have died of heroic death and for them the death of Jesus on the cross is foolishness. Cross-of Christ did not match to their intellectual criteria.

**Thirdly,**If cross is a scandal to Jews and an absurdity to the Greeks,it is an 'embarrassment' to the Romans. The word embarrassment is defined as a state of feeling fooloish infront of others .Romans reserved the cross for criminals, traitors and for lower class people and interestingly no Roman citizen is put to death on cross. They passed a decree that the very word

‘cross ’ should be removed from the eyes and ears of every Roman citizen.

**The four-gospel** writers have devoted a sufficient amount of space to the last week of Jesus life on earth. Mathew and Mark about a third, Luke a quarter and John as much as half. Peter and Paul also emphasized on the suffering of Jesus, His death and resurrection. They encouraged their readers who are facing severe oppositions to consider it pure joy to suffer for Jesus sake.

We shall examine the different shades of Cross of Christ intermsofits manifestation,achievements,significance and splendor.

**Firstly,** we shall explore the ‘Manifestation of Cross’. Apostle Paul clearly writes that cross of Christ manifestes the power of God and the wisdom of God, I Cor1:24v . Cross-manifested the power of God.Power to deal with sin and to restore people to the right relationship with God. Cross also has got the power to transform individuals. Cross awakes the dullest conscience, melts the hardest heart, cleanses the unclean and redeems the prisoners. Also Cross- manifested the wisdom of God. The foolishness of God is wiser than human wisdom. The world operates on self centredeness and God operates on self denial. He humbled and surrendered himself and in doing so he established real wisdom and mighty authority. The Power & Wisdom of Godwere establishedonce for all through theresurrection of Jesus Christon the third day after his death.If Jesus had taken the curse of God on his own account that is for his sins then as Jews argued he would have never risen from the dead. But interestingly Jesus bore the curse of God for the sins of the entire world on the Cross.

**Secondly ,**we shallexplore the achievements of Cross.As stated in I Corinthians 1:30,Cross-achieved the righteousness, the word ‘righteous ‘is borrowed from the law courts. It is defined as state of moral right or behavior that is right with the accepted standards. Bible clearly says that there is no one righteous, not even one… and no one will be declared righteous by observing the law, (Romans 3:9,20vv). But Christ achieved righteousness to all who believe him through faith. Cross-achieved holiness,and the word is borrowed from the temple courts. It is defined as morally pure or set apart for holy works. Christ has set all who believed in him as his own for his own purposes. Cross – achieved Redemptionand**t**he word is borrowed from the slave market. The word is defined as regaining something in exchange for payment. Christ payed the price and set us free from the power of sin and from its consequences.

**Thirdly,** we shall explore the significance of Cross. Once Jesus emphatically stated to all who are following him that “ If any one would come after me, he must deny himself and take up his cross daily and follow me” – Mark 8:34v. These


strong and straight words of Jesus had upset many followers as Cross of which Jesus is talking about includes shame, suffering, humiliation, persecution, rejection, ridicule, pain, tribulations, trails, loneliness and even death. Jesus calls his followers to deny themselves. To deny oneself is to die to self,die to worldly lifestyle,die to worldly passions,die to old nature, die to old habits, die to old mindset and die to old man. Deitrich Bonhoeffer, was a German pastor and theologian know for his opposition to National Socialism and for his great Christian writings. He was arrested by Hitler in 1943 and was later executed in the Flossenburg concentration camps by the Nazi's for his faith and voice. Before his death writing from his prison Bonhoeffer once said, “”when Christ calls a man, he bids him come and die”.

**Fourthly,** we shall explore the splendor of the Cross-inthe preaching of the Gospel. Apostle Paul empathically states in Galatians 3:1 “before your very eyes Jesus Christ was clearly portrayed as crucified”. For Apostle Paul, the Cross-takes the central seat in gospel preaching. The word ‘portrayed ‘comes from the Greek word “prographo” , ‘grapho' means to draw,to paint and ‘ pro' means before , put to gather the word means to draw a picture before your very eyes. Gospel preaching is proclaiming cross visually as a present permanent reality. It's a challenge to all gospel preachers to present the cross in its entire splendor as the focus and object of personal faith for any generation and for any group. The essence of the gospel will never change. We need to present Jesus Christ as been crucified before the very eyes of the students in its entiresplendor. The Cross of Jesus on one-side talks about the holiness and wrath of God in terms of how much God hates sins. On the other side, It talks about the manifestation of agape Love of God for the unworthy sinners. The cross of Jesus crystal clearly brings the undeniable fact that ,this is the only way by which God accepts unjust sinners and there is no other way. If there is another way to deal with sin and sinners, Jesus would not had to suffer and die.

RODNEY SMITH(was a British evangelist and he conducted evangelistic campaigns in the united state and Great Britain. Rodney is universally called as ‘ Gipsy Smith' as he was raised in Gypsy camp. He was born in 1860 , in a tent and never attended a school not even for a day. He had an encounter with the living God, which has forever transformed his life. He preached Gospel for over 70 years from the day he met Christ that is from 1876 to his last breath, 1947. On one occasion, the interviewer asked him on BBC to tell the secret of his unwavering zeal in preaching the gospel for many long years ,for which hereplied, “ I never lost the wonder of the Gospel”.

**Sudhir kumar gaddam**

# సద్వాక్యం, సద్భక్తి



వైద్యుడు మరియు చరిత్రకారుడైన లూకా 'అపోస్తలుల కార్యములు' గ్రంథంలో తీతు యొక్క ఉనికిని 15వ అధ్యాయములోని యెరూషలేము సంప్రదింపుల సన్నివేశంలో జ్ఞాపకం చేయక పోయినా (బహుశ : సహోదరుడు కావచ్చు) గలతీయులకు ఉత్తరం వ్రాస్తూ పౌలు రెండవ అధ్యాయం ప్రారంభంలో 'నేను తీతును వెంట బెట్టుకుని బర్నబాతో కూడా యెరూషలేము వెళ్ళాను' అని వివరిస్తాడు. దీనిని బట్టి తీతు పౌలుకు సహచారి అని, ప్రియమైన స్నేహితుడు అని తెలుస్తుంది. ఇతడి జన్మస్థలం క్రేతు ద్వీపమని, ఈకొనియ అని భిన్నాభిప్రాయాలున్నా బైబిల్ పండితుడు, చరిత్రకారుడైన క్రిసోస్టమ్ ఇతని స్వగ్రామం కొరింథు అని తెలియజేస్తాడు. ఇతడు క్రీస్తును అంగీకరించిన హెల్లేనీయుడు. తీతు అన్న పదానికి అర్థం 'సంతోషపెట్టడం' సార్థక నామధేయునిగా దేవుని సంతోషపెట్టిన వానిగా తీతును చూస్తాం.

పౌలు వ్రాసిన మొదటి పత్రికను అతని ప్రతినిధిగా తీతు కొరింథు సంఘానికి అందించాడు. యూదయలోని పేద క్రైస్తవుల నిమిత్తం డబ్బును సేకరించాడు. (1 కొరింథీ 16:1-2, 2 కొరింథీ 12:18, 8:14) కొరింథీ సంఘములో సమస్యలు తలెత్తినప్పుడు మరియొక ఉత్తరాన్ని కూడా చేరవేస్తాడు. (2 కొరింథీ 2:9), చేరవేసిన తరువాత మాసిదోనియను దాటి త్రోయలో కలుసుకుందాం అని చెప్పిన పిదప తీతు రావడం ఆలశ్యం కావడం వల్ల పౌలు మాసిదోనియకు వెళ్ళి తీతు ద్వారా కొరింథు సంఘాన్ని గూర్చి ప్రోత్సాహకరమైన సమాచారాన్ని విని రెండవ పత్రికను వ్రాసి తీతు ద్వారా కొరింథు సంఘానికి పంపుతాడు. తీతు నమ్మకస్థుడు.

మొదటిసారి చెర నుండి విడిపించినపుడు లేక రెండవ మిషనరీ ప్రయాణములో క్రేతు ద్వీపములోని సంఘములను క్రమపరచాలని, ప్రతి పట్టణంలో పెద్దలను ఏర్పాటు చేయాలనే అతి ప్రాముఖ్యమైన బాధ్యతను పౌలు అప్పగిస్తాడు. తీతు ధృఢమైన వ్యక్తిత్వం కలవాడు. సంక్లిష్టమైన కార్యాలను కూడా నిర్వహించడానికి సత్తా కలిగిన వ్యక్తి.

క్రేతు ద్వీపం గ్రీసు దేశానికి 80 కి.మీ దూరంలో ఉంది. 256 కి.మీ పొడవు 56 కి.మీ వెడల్పు కలిగి 20480 చ.కి.మీ వైశాల్యం కల ద్వీపం. ఈ ద్వీపంలో అనేక పట్టణాలు ఉన్నాయి. ఈ ద్వీపంలో సంఘం ఏర్పడుటకు ఒకే ఒక ఆధారము పెంతెకోస్తు పండుగ దినము. ఈ ద్వీపము నుండి పెంతెకోస్తు పండుగను ఆచరించడానికి యెరూషలేము వచ్చినవారు అపోస్తలుల సువార్త విని విశ్వసించిన కొందరు తిరిగివచ్చి సంఘాన్ని స్థాపించారు.

తీతు సంఘాలను క్రమరచే విధానాన్ని తప్పుపట్టి వ్యతిరేకిస్తున్న సమయంలో పౌలు ధైర్యపరుస్తూ మాదిరిగా ఉండాలని ఈ ప్రతిక ద్వారా ప్రోత్సాహిస్తున్నాడు.

ఈ పత్రికలో పౌలు భక్తుడు క్రేతు సంఘంలోని లోపాలను సరిదిద్దడం, యోగ్యులైన పెద్దల్ని నియమించడం, తప్పుడు బోధల్ని, బోధకుల్ని ఖండించడం, సత్క్రియలు చేస్తూ పరిశుద్ధంగా జీవించేలా విశ్వాసులందరినీ పురికొల్పడం లాంటి విషయాలెన్నో ప్రస్తావించాడు. నా హృదయానికి హత్తుకున్న విషయం మాత్రం – యేసు క్రీస్తుని మాదిరిగా చూపిస్తూ (2:14) తీతును క్రేతు సంఘంలోని వృద్ధులకు, యువతీ యువకులకు, దాసులకు తనను తానే మాదిరిగా, ఆదర్శంగా, కొలబద్దగా, ప్రమాణంగా, గీటురాయిగా కనపర్చుకొమ్మని ప్రోత్సహించడం. ప్రభుక్రీస్తూ నిను పోలి నడిచెదము నీ త్యాగం, నీ అర్పణ ధరననుసరించెదము నీవేగా మా మాదిరి, నీదేగా మా గురి !

అందులో భాగంగా సద్భక్తిని నిర్వచించడం అందులో యిమిడి ఉన్న మూడు కీలక అంశాల్ని వివరించడం గమనిస్తాం.

**సద్భక్తి :-**

అంతరంగ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రదర్శించడాన్నే భక్తి అంటాము. కానీ ఇక్కడ 1:1,2లో పౌలు వివరిస్తున్న భక్తి లోపల మాత్రమే దాచుకొనేది కాదు, బయటికి మాత్రమే దాచుకొనేది కాదు, బయటికి మాత్రమే ప్రదర్శించేది కాదు. సంపూర్ణ భక్తి (1 తిమోతి 2:1) భక్తి

గల వారమని చెప్పుకోవడమే కాదు, దాని శక్తిని ఆశ్రయించే భక్తి (2 తిమోతి 3:5) సంతుష్టి సహితమైన భక్తి (1 తిమోతి 6:6) జీవితాంతం, జీవితానంతరం ప్రయోజనకరమైన భక్తి (1 తిమోతి 4:8)

ఈ భక్తి నిరీక్షణతో కూడినది. ఆ నిరీక్షణ నిత్యజీవాన్ని గూర్చినది. ఆ నిత్యజీవం దేవునిచే వాగ్దానం చేయబడింది. బయలుపర్చబడింది. అనుభవం లోనికి వచ్చింది. ఈ భక్తికి ఆధారం సత్య విషయమైన అనుభవజ్ఞానం. వినికిడి జ్ఞానం కాదు సుమా! అదే విశ్వాసుల విశ్వాసానికి, ప్రవర్తనకు పునాదియైన సత్య వాక్యాన్ని గూర్చినది. 1:1,2లో యిన్ని విషయాలు పొందుపరచబడ్డాయి. లోతుగా ధ్యానించండి. మీకు కావలసిన పాలు, మాంసం, జుంటె తేనె,కొవ్వు మెదడు పుష్కలంగా దొరుకుతాయి.

క్రేతీయులు ఎప్పుడూ అబద్ధంలో మునిగితేలుతూ, దుష్టమృగాల్లా ప్రవర్తిస్తూ, సోమరులైన తిండి పోతులుగా చెప్పబడ్డారు. (1:12) అలాంటి అబద్దీకులలో కూడా సద్భక్తిని పుట్టించగల మన అబద్ధమాడనేరని దేవుడు (1:3) తన సత్య వాక్యం ద్వారా Gospel of grace produce Godiness even in Crete. మరి మన ఊర్లోని మూర్ఖమైన వక్ర విద్యార్థులలో పుట్టించలేడా, తప్పక పుట్టించగలడు.



సద్భక్తిలో మూడు అంశాలున్నాయి.

1.స్వస్థబుద్ధి, 2. సత్క్రియలు, 3. సదుపదేశము (2:8,7)

సద్భక్తితో బ్రతకడం అంటే నువ్వూ నీ బుద్ధీ మంచిగా, మాదిరిగా ఉండాలి. నువ్వూ నీ క్రియలు మంచిగా,మాదిరిగా ఉండాలి. నువ్వూ నీ ఉపదేశం మంచిగా, మాదిరిగా ఉండాలి.

**1. స్వస్థబుద్ధి :**

మనుష్యులు క్రియల ద్వారా మనం ప్రదర్శించేదాన్ని లక్ష్య పెడతారేమో గాని మన దేవుడు మన హృదయాలను, బుద్ధిని లక్ష్యపెడతాడు (1 సమూ 16:17) మనం ఏం చేశాం అన్నదాని కంటే, నేను ఏమై ఉన్నాను, ఎలాంటి మనస్సు, వైఖరి, దృక్పథం కల్గి ఉన్నామన్న దానికే ప్రభువు ప్రాధాన్యతనిస్తాడు. మన పరిచర్య కంటే మన జీవన విధానానికే ప్రథమ స్థానాన్ని ఇస్తాడు. నీ బోధ, నీ పరిచర్య కంటే ముందు నిన్ను గూర్చి జాగ్రత్తపడు. (1 తిమోతి 4:16) నీ సామర్థ్యం కంటే నీ సౌశీల్యం ఆయనకు ముఖ్యం.

ఆయన తన్ను తాను అర్పించుకున్నదే, మనం మన భక్తిహీనతలను, దురాశలను విసర్జించి ఆయన రెండవ రాకడ కొరకు సిద్ధపాటుతో ఎదురుచూస్తూ, స్వస్థబుద్ధితో, నీతితో, భక్తితో జీవించాలని, మనం ఐక్యత, పరిశుద్ధత కలిగి ఆయన యందు అంచంచల విశ్వాసంతో ఆయన చిత్తానికి విధేయులమై అంకిత భావంతో ఆయన మనకప్పగించిన పనిని సంపూర్ణంగా నెరవేరుస్తూ అప్పగించుకోవాలి. ఎవరి తృణీకరణకు లోను కాకుండా, అందరూ మనల్ని తలెత్తి చూసేలా జీవించాలని ఆయన అభిలాష. దావీదు సుబుద్ధి కల్గి ప్రవర్తించినట్లు (2 సమూ 18:11,13)

దానియేలు అతిశ్రేష్ఠమైన బుద్ధి గలవానిగా కొనియాడబడినట్లు చూస్తాము. (దానియేలు 6:3)

**2. సత్క్రియలు :**

మన సత్క్రియల యందు ఆసక్తి కలిగి వాటిని చేయడానికి ఉవ్విళ్ళూరే వారంగా (2:14) వాటిని చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటూ (3:1) వాటిని శ్రద్ధగా చెయ్యడంపై మనస్సుంచాలని (3:8) నిష్ఫలులు కాకుండా, అవసరాన్ని బట్టి, సమయోచితమైన సత్రియలు శ్రద్ధగా చేయడానికి నేర్చుకుంటూ (3:14) వాటియందు అనుభవం కలవారు కావాలని (1 తిమోతి 6:19) పౌలు భక్తుడు కోరుకుంటున్నాడు.

ఈ సత్క్రియలు మనం చదువుకునే కళాశాలలో, పనిచేసే స్థలాల్లో, కార్యాలయాల్లో ప్రతిబింబించాలి. పరిచర్యలోనూ ప్రతిధ్వనించాలి. అవి దేవుడు మనం చేయాలని ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు (ఎఫెసీ 2:10)

మచ్చుకు కొన్ని – దేవుని, దేవుని బిడ్డలను, పరిచర్యను ప్రేమించడం, ఆతిధ్యమివ్వడం, ఆయన కొరకు వెలగడం, వెళ్ళడం. ఆయన గుణగణాలను ప్రదర్శించడం, ప్రకటించడం, ఆయనను సేవించడం. ఆయనకు అర్పించడం. త్యాగపూరితంగా యివ్వడం, క్షమించడం...

నీ చేతికివచ్చిన ఏ పని అయినా – చదువైనా, ఉద్యోగమైనా, పరిచర్య అయినా – నీ శక్తి లోపం లేకుండా చెయ్యి (ప్రసంగి 9:10) అశ్రద్ధగా చేస్తే శాపగ్రస్తులమవుతాం. జాగ్రత్త (యిర్మీయా 48:10)

ఈ సత్క్రియలు చేయడానికి మనకి స్ఫూర్తి నిచ్చేది

ఆయన మనకోసం చేసిన అతిశ్రేష్టమైన సత్క్రియ తన్ను తాను మన కొరకు అర్పించుకోవడం. అంతేకాదు మనలో రక్షణ అనే సత్క్రియను ప్రారంభించిన వాడు,కొనసాగించేవాడు, ముగించేవాడు ఆయనే. (ఫిలిప్పీ 1:3-6) దానికి ప్రతిస్పందనగానే మనం ఏ సత్క్రియలు చేసినా. యివన్నీ చేయడానికి కావలసిన వాటనన్నింటినీ దయచేస్తున్నదీ అయనే (2 పేతురు 1:3) ఈ సత్క్రియలు చేసేది మనం మంచివారం, గొప్పవారం అనిపించుకోవడానికి కాదు. ఆయనను మహిమ పరచడానికే సుమా! (మత్తయి 5:16, 1 పేతురు 2:12)

### 3. సద్బోధ / సదుపదేశము

మన బోధ ఆరోగ్యకరమైనదిగా, కల్తీ లేనిదిగా వుండాలని (2:1) మనం మంచి ఉపదేశం చేసేవారిగా ఉండాలనీ (2:5) మోసంలేని, మాన్యమైన, నిరాక్షేపమైన ఉపదేశంగా అది ఉండాలని (2:7) దేవుని చేత హెచ్చరించబడుతున్నాము. మన ఉపదేశాన్ని బట్టి, దేవుని వాక్యం దూషింపబడకుండా ఉండాలని (2:5) దేవుని ఉపదేశాన్ని అలంకరించేలా (2:9) ఉండాలంటే ముందు మనం ఆ ఉపదేశాన్ని అనుసరించే వారమై ఉండాలి.

సత్య వాక్యాన్ని సరిగా విభజించి ఉపదేశించడం యోగ్యుడైన పనివాని లక్షణం (2 తిమోతి 2:15)

కల్పనాకథలు, సత్యమునకు భిన్నమైన బోధలు ఖండించు (1:10-16)

సరియైన బోధను ప్రోత్సహించు (2:5)

హెచ్చరించు, గద్దించు, ఖండించు, బుద్ధిచెప్పు (2:15)

ప్రోత్సహించు (2 తిమోతి 2:2)

వాక్యాన్ని వివరించు, అనుసరించు, అందులో పెంపారు (1 తిమోతి 4:6)

వాక్యం నీలో సమృద్ధిగా ఉండనియ్యి (కొలస్సీ 3:16)

నువ్వు వాక్యంలో నిలకడగా ఉండు (2 తిమోతి 3:15)

ఈ వాక్యానికి సాక్షిని, ప్రకటించువాడను, బోధించువాడను నేనే అంటాడు పౌలు భక్తుడు. (1 తిమోతి 2:7) దేవుని వాక్యాన్ని నేర్చుకొని, నెరవేర్చి నేర్పించిన ఎజ్రా మనకు సుపరిచితుడే (ఎజ్రా 7:10) సిలువకూ, పశ్చాత్తాపానికీ మన బోధలో ప్రథమ స్థానం యిస్తున్నామో లేదో చూసుకోవలసిన సమయం ఆసన్నమైనది. అది మన పరిచర్యలో కొందరు దుర్బోజులకు కారణం. ఇతరులను మన బోధల ద్వారా మెప్పించడం మానేద్దాం. " వ్యతిరేక, ప్రతికూల సేవాయాత్రలో బలము నీ వాక్యం" స్వస్థ బుద్ధితో, సత్క్రియలు చేస్తూ, సద్బోధనందిస్తూ, సద్భక్తిని ఆచరిస్తూ మన సార్వభౌమ ప్రభువుకు మహిమ తేవడంలో ప్రభువు మనకు సదా తోడైయుండి సహాయం చేయును గాక. – సహో. జాన్ విక్టర్, కర్నూలు

Continue... **ఇ.యు విద్యార్థి కెరీర్...**

చేసే ఓ E.U. విద్యార్థి ! దేవుని రాజ్యం భూమి మీదకు ఎలా వస్తుంది ? నీ వల్లనే కాదా ? నాకేమి రాదంటూ, నేనేమి చేయలేనంటూ చేతులు ముడుచుకొని కూర్చోవడానికి కాదు దేవుడు నిన్ను పిలిచింది. నువ్వు ఆ కళాశాలలో చదవడంలో దేవుని ఉద్దేశ్యం ఎంతో వుంది. దేవుని తలంపులు మన తలంపుల వంటివి కావు. నీ పట్ల ఉన్న దేవుని పిలుపులో విద్యాభ్యాసం కూడా ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. అందుకనే దేవుని పిలుపును ఒక్క కోణములోనే చూడకూడదు. ఒక E.U. విద్యార్థికి 'చదువు' అనేది కేవలం లోకసంబంధమైన కార్యక్రమమే కాదు. పరలోక సంబంధమైన ప్రణాళిక. మన జీవితాల్లో భౌతిక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో సమతూకంగా ఎదుగుదలను కల్గి ఉండాలని దేవుని కోరిక. అందువల్లనే క్రీస్తు ప్రభువు ఒక సంపూర్ణ మానవునిగా మనకందరికీ అద్భుతమైన మాదిరి, ప్రియ చెల్లీ ! తమ్ముడూ ! నీ చదువు విషయంలో దేవునికి ఉన్న ప్రణాళికను గుర్తించావా ? లేక గుర్తించి కూడా నిర్లక్ష్యంగా ఉన్నావా ? అని డేవిడ్ రాజకుమార్ అన్న బాధగా, బాధ్యతగా ఉద్వేగంగా మాట్లాడుతున్న మాటలు నా హృదయాన్ని తాకుతూ మెత్తన చేస్తున్నాయి. ఆ దేవాది దేవుని సింహాసనము ముందు మోకాళ్ళపై ఉండి కన్నీరు కారుస్తూ ఆయన ఉపదేశాన్ని వింటున్న ఫీలింగ్ కలిగి వళ్ళంతా పులకరించినట్లయ్యింది. నా కళ్ళ ముందున్న పొరలు ఒక్కొక్కటిగా తొలగి పోతూ దేవుని ప్రణాళిక స్పష్టంగా కనబడుతుండగా దేవా ! నాకు సహాయం చెయ్యి. ఆలోచన చెప్పుటయు, లెస్సయిన జ్ఞానము ఇచ్చుటయూ నీ వశమే. (సామె 13 : 10) నీ యందు భయభక్తులు కలిగి నీ జ్ఞానాన్ని పొందునట్లు చెయ్యి. (సామె 1 : 7) బుద్ధి జ్ఞాన సర్వ సంపదలు నీయందే ఉన్నాయి. (కొలస్సీ 2 : 31) జ్ఞానము సంపాదించి, వివేచన కల్గి ధన్యకరంగా జీవించే జీవితాన్ని ఇవ్వమని మౌనంగా ప్రార్థించాను. రాజు యొక్క ఉపదేశం విని ఆయన ఆజ్ఞ మేరకు యుద్ధరంగానికి వెళ్ళే వీర సైనికునిలా రూంకి వెళ్ళాను ధృడనిశ్చయంతో, విన్న విషయాలను నెమరు వేసుకుంటూ.

– సహోదరి శ్యామలా కృపారావు
ఎ.జి. జోన్

# ఏప్రిల్ 2019
# ప్రార్థనాంశాలు




### ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ - సహో॥ పి. రామకృష్ణ
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఖమ్మం - సహో॥ దయాకర్
వరంగల్ - సహో॥ అనీల్
స్టాఫ్ - సహో॥ రాజేష్ దాసరి
స్టాఫ్ కోఆర్డినేటర్ - సహో॥ ఎల్. శ్రీధర్

**వరంగల్ :**

**ఎన్.ఐ.టి :**

అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ పాల్, థామస్, షలోమితి, సేరెన్ మరియు విల్మాలు క్యాంపస్ ప్లేస్మెంట్ అయినందుకు, జరిగిన హాఫ్-డే రిట్రీట్ బట్టి స్తుతించండి.

అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ డిటి క్యాంప్, వాలెడిక్టరీ ప్రోగ్రాం కొరకు, అన్ని అరేంజ్మెంట్స్ మరియు ఆర్థిక అవసరతల కొరకు ప్రార్థించండి.

### నార్త్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ - సహో॥ జీవరత్నం
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఆదిలాబాద్ - సహో॥ లూథర్ కింగ్
కరీంనగర్ - సహో॥ శ్రీనివాస రావు
స్టాఫ్ - సహో॥, ఎన్. మోహన్, కరీంనగర్
సహో॥ బి. చంద్రం, ఆదిలాబాద్

**ఆదిలాబాద్ :**

బిబియస్, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, బ్రదర్ ప్రదీప్ కుమార్ మరియు సిస్టర్ జెస్సికా నూతన కుటుంబం కొరకై స్తుతించండి.

ఆదిలాబాద్ లో డిపిసి జరుగునట్లు, జోహాన్స్ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**దిల్వరాపూర్, ఆదిలాబాద్ :**

క్రమంగా జరుగుచున్న ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

ఇంటర్ పరీక్షలు వ్రాసిన విద్యార్థుల కొరకు, ఇ - క్యాంపు కొరకు ప్రార్థించండి.

**మంథని, జెఎన్‌టియు :**

అకడమిక్స్ లో మంచి ఫలితాల కొరకు, హార్టీ కల్చర్ కాలేజీలో లభించిన కాంటాక్ట్స్, క్యాంపస్ లోపల స్టూడెంట్స్ స్వయంగా బైబిల్ స్టడీస్ తీసుకోవడం బట్టి స్తుతించండి.

విద్యార్థులు స్టడీస్ మరియు ఆత్మీయ జీవితాన్ని బాలెన్స్ చేసుకొనునట్లు, స్టూడెంట్స్ దర్శనాన్ని స్వంతం చేసుకొనునట్లు, గర్ల్స్ మినిస్ట్రీ కొరకు(ప్రస్తుతం ఇద్దరు బిలీవింగ్ గర్ల్సఉన్నారు), అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ బ్రదర్ దివాకర్, సిస్టర్ సహన, సిస్టర్ సమత ల కొరకు, హార్టీ కల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

### వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ - సహో॥ సునీల్ సుభాస్కర్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
నిజామాబాద్ - సహో॥ జి. మహారాజ్
మెదక్ - సహో॥ నరేందర్
స్టాఫ్ - సహో॥ కె. రవి కుమార్, కామారెడ్డి
సహో॥ సి.హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**పఠాన్ చెరువు :**

మిషన్స్ రిట్రీట్, ఆర్.సి పురం హాస్టల్ లో లభించిన నూతన కాంటాక్ట్‌ను బట్టి స్తుతించండి.

రానున్న విద్యాసంవత్సరం లో వార్షిక ప్రణాళిక కొరకు, ఎఫెక్టివ్ బైబిల్ స్టడీస్, అవుట్ రీచ్ ఎల్లంకి కాలేజీ కొరకు, బ్రదర్ సుధాకర్ కెరీర్, ప్రేయర్ వాక్స్ కొరకు ప్రార్థించండి.

**సిద్ధిపేట :**

మార్చి 3-4 తేదీలలో జరిగిన బాయ్స్ ఇ-క్యాంప్ మరియు ప్రభువును అంగీకరించిన విద్యార్థులు అక్షయ్, కిరణ్, సురేంద్ర, రజినీకాంత్, ఆనంద్, మార్చి 21 న సిద్ధిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విద్యార్థినీలకు జరిగిన గాస్పెల్ ఈవినింగ్‌కు హాజరైన నలుగురు స్టూడెంట్స్‌ను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ గా బాయ్స్ బైబిల్ స్టడీ జరుగులాగున మరియు స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, మెడికల్ కాలేజీ విద్యార్థినుల కోసం ఇబియస్ ప్రారంభించుటకు ద్వారాలు తెరుచుటకు ప్రార్థించండి. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ విద్యార్థినులకు హాస్టల్‌లో బైబిల్ స్టడీ జరుపుటకు పర్మిషన్ ఇచ్చులాగున మరియు రెగ్యులర్ గా ఇజియఫ్ జరుగులాగున ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ -
సహో॥ బి. ఎన్. శ్రీనివాస రావు
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
హైదరాబాద్ - సహో॥ వై. సత్యవేలు
రంగారెడ్డి - సహో॥ శ్రీకాంత్
స్టాఫ్ - సహో॥ కె. గాబ్రీయేల్, హైదరాబాద్
సహో॥ జి. సందీప్, రంగారెడ్డి
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్
స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి. ఎలిజబెత్‌సాలోమోన్
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహోదరి స్వప్న, హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహో॥ కృపారావు, రంగారెడ్డి
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహోదరి క్రాంతి, హైదరాబాద్
స్టాఫ్ కో-ఆర్డినేటర్ - సహో. రాజ్ కుమార్, హైదరాబాద్

**విద్యానగర్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బిబియస్, ఇబియస్ మరియు డిటి క్యాంప్ కు అటెండ్ అయిన ఆరుగురు విద్యార్థుల కొరకు, మాస్టర్ జాషువా హెర్నియా సర్జరీ, జరిగిన వుమెన్స్ డే సెలబ్రేషన్స్, బ్రదర్ కార్తీక్ వివాహం
బట్టి స్తుతించండి.

క్రమమైన ఎం.పి.సి.ల కొరకు, సిస్టర్స్ గోల్డీ, రోడా, సుస్మిత ల పరీక్ష ఫలితాల కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు మరియు సెటిల్మెంట్ కొరకు, గ్రాడ్యుయేట్లు పరిచర్యను మరియు జాబ్స్ ను బాలెన్స్ చేసుకొనునట్లు, అప్ కమింగ్ పిక్నిక్ ప్రోగ్రాం, సిస్టర్ షీబా ఆరోగ్యం, మాస్టర్ జాషువా పోస్ట్ సర్జరీ రికవరీ నిమిత్తం ప్రార్థించండి.

**కోఠి జోన్ :**

క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజియఫ్ లో అందరి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

**చార్మినార్ :**

పరిచర్య అంతటిలో దేవుని సహాయం మరియు సిస్టర్ స్వప్న ఎం.యస్.సి. నర్సింగ్ పూర్తి చేయుటకు, ఫెర్నాండేజ్ హాస్పిటల్ లో వచ్చిన ఉద్యోగాన్ని బట్టి స్తుతించండి.

అవుట్ గోయింగ్ స్టూడెంట్ బ్రదర్ దేవ స్వామి (పాలిటెక్నిక్ ) భవిష్యత్ కొరకు, అందరు తమ తోటి విద్యార్థులను రీచ్ అగునట్లు, ఇబియస్ మరియు బిబియస్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్ కుటుంబాలు మరియు వారి పిల్లల ఆరోగ్యం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**ఎల్.బి నగర్ :**

జరిగిన డి.టి. క్యాంప్ మరియు సిస్టర్ షారోన్, సిస్టర్ నిత్యలు ఇంటర్ పరీక్షలు రాసినందులకై స్తుతించండి.

మార్చ్ 31 వాలెడిక్టరీ ప్రోగ్రాం, న్యూ కమిటీ, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ (బ్రదర్ కృపాకర్, బ్రదర్ అరుణ్, బ్రదర్ ఆనంద్), ఇంటర్ రిజల్ట్స్, ఏప్రిల్ మరియు మే నెలలో విద్యార్థుల పరీక్షలు, డిటి క్యాంప్ అటెండ్ అయిన విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం, ఎల్.టి. క్యాంప్ కొరకై ప్రార్థించండి.

**దిల్‌షుక్ నగర్ :**

డి.టి. క్యాంప్‌కు అటెండ్ అయిన ముగ్గురు విద్యార్థుల కొరకు, ప్రేయర్ వాక్స్, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బ్రదర్ నరేశ్‌కి ఇచ్చిన మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

బిబియస్ క్రమంగా జరుగునట్లు, ఎంపిసి లు మరియు ఓపెన్ హోమ్ కొరకు, మార్చ్ 21 న జరుగనున్న ప్రోగ్రాం, బ్రదర్ జాకబ్, బ్రదర్ లక్ష్మణ్, బ్రదర్ రాజశేఖర్ మొదలగు గ్రాడ్యుయేట్ల కుటుంబాల కొరకు, వారు పరిచర్యను ఉద్యోగాన్ని బాలెన్స్ చేయగలుగుటకు, దేవుని చిత్తములో సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ మరియు బిబియస్‌లకై, దేవుడు ఏలీయా అన్న కుటుంబాన్ని వికారాబాద్‌కి యాడ్ చేయడాన్ని బట్టి, యుఇఎస్ఐ పరిచర్య కొరకు మంత్లీ కాంట్రిబ్యూషన్ క్రమంగా పంపగలుగుతున్నందుకు స్తుతించండి.

ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు, డిగ్రీ విద్యార్థుల రిజల్ట్స్ కొరకు, బ్రదర్ చక్రి పోలీస్ సెలెక్షన్స్‌కి ప్రిపేర్ అవుతుండగా దేవుడు సహాయం చేయులాగున, బ్రదర్ యాదగిరి వివాహం కొరకు ప్రార్థించండి.

**సైదాబాద్ :**

ఇయు మరియు ఇజియఫ్ సభ్యుల ఆరోగ్యం, విద్యార్థుల రిజల్ట్స్, ఎంవియస్ఆర్ కాలేజీ వద్ద బ్రదర్ చిట్టిబాబు గృహ నిర్మాణం కొరకు, గేట్ పరీక్షలో బ్రదర్ చైతన్యకు వచ్చిన మంచి మార్కులను బట్టి స్తుతించండి.

మార్చిలో (1–4 వరకు) జరిగే డిటి క్యాంప్ కు విద్యార్థులను పంపగల్గునట్లు, బిటెక్, డిప్లొమా పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు, బైబిల్ స్టడీస్ అన్ని క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్ :**

బ్రదర్ సాలుబాబు సిస్టర్ విజయలకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, బ్రదర్ శ్రీనివాస్ మరియు సిస్టర్ ప్రిస్కిల్లకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, మార్చ్ 21 న విద్యార్థుల పేరెంట్స్‌తో కలిసి వుమెన్స్ డే సెలబ్రేషన్ జరిపినందులకు, సింగిల్ గ్రాడ్యుయేట్ మెన్ కు జరిగిన ప్రీ మారిటల్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం, వాలెడిక్టరీ మరియు పిబియస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ దీప్తి జాబ్‌ను బట్టి స్తుతించండి.

క్రమంగా, అర్థవంతంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, ఎంపిసి సెల్స్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు వివాహాల కొరకు, న్యూ ఎం ఐజి మరియు అమీన్పూర్ లో బైబిల్ స్టడీస్ జరుగునట్లు, బీరంగూడ లో నూతన బైబిల్ స్టడీ ప్రారంభించునట్లు, ప్రేయర్ వాక్స్, సిస్టర్ దీప్తి ఆరోగ్యం కొరకు, సిస్టర్ సూసన్ తల్లిగారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**రామాంతపూర్ :**

బ్రదర్ నాగరాజు సిస్టర్ మాధవిలకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, బ్రదర్ తేజ స్వస్థత, బ్రదర్ ఫ్రాన్సిస్ డిగ్రీ మొదటి సంవత్సరం లో 70% సాధించుటను బట్టి స్తుతించండి.

సిస్టర్ లిడియా ఇంటర్ సెకండియర్ ఫలితాలకై, సిస్టర్ జయకు తీవ్రమైన దగ్గు నుండి స్వస్థత, మాస్టర్ జేసన్ మరియు జాషువాల రక్షణ కొరకు, సిస్టర్ స్వాతి సైనసైటిస్ నుండి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**ఐడిపిఎల్ :**

మార్చ్ 8–10 వరకు జరిగిన మినీ డిటి క్యాంప్, మార్చ్ 16 వుమెన్స్ డే సెలబ్రేషన్, గాజులరామారం మరియు సూరారంలలో జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

వాలెడిక్టరీ ప్రోగ్రాం కొరకు, బిటెక్ విద్యార్థుల ఎగ్జామ్స్ వారి ఆరోగ్యం, ఎయిర్ పోర్ట్ అథారిటీకు సెలెక్ట్ అయిన బ్రదర్ యేసుబాబు అప్పాయింట్మెంట్ లెటర్ కొరకు ప్రార్థించండి.

**మోతీ నగర్:**

జరిగిన వుమెన్స్ డే ప్రోగ్రాం, వాలెడిక్టరీ ప్రోగ్రాం కొరకు, నూతన కమిటీ, నూతన సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్ వంశీ, బ్రదర్ బ్రహ్మం మరియు సిస్టర్ ప్రేమల వివాహం బట్టి స్తుతించండి.

జోన్ లోని అన్ని కాలేజీలు రీచ్ అగుటకు, దర్శనం కలిగి సమర్థవంతంగా పరిచర్య చేయునట్లు, స్టూడెంట్ చొరవ కొరకు ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

మార్చ్ 17న జరిగిన బిలీవర్స్ రిట్రీట్, మార్చ్ 9న జరిగిన వుమెన్స్ డే లను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ మీనింగ్ ఫుల్ క్వయిట్ టైం కలిగివుండునట్లు , దర్శనం కలిగి పరిచర్య చేయాలని, ప్రేయర్ వాక్స్, క్రమమైన బిబియస్ ల కొరకు, నేచర్ క్యూర్ విద్యార్థుల కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ కొరకు, జోన్ లోని అన్ని కాలేజీలు రీచ్ అగునట్లు, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న వారి కొరకు, ఎస్.వి.పి కి అటెండ్ అయిన బ్రదర్ రామక్రిష్ణ కొరకు, బ్రదర్ కరుణాకర్, బ్రదర్ మధు, సిస్టర్ మాధురిల ఆరోగ్యం కొరకు, బిలీవింగ్ స్టూడెంట్స్ అందరూ బిబియస్ కు క్రమంగా అటెండ్ అగునట్లు ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

బ్రదర్ గాబ్రియేల్ కుమార్తె కొరకు, సిస్టర్ స్నేహ ఆరోగ్యం కొరకు, మెట్టు లో ఇబియస్ మరియు బిబియస్ జరుగులాగున, బ్రదర్ రంగారావ్ చిల్డ్రన్ ఆరోగ్యం కొరకు, సిస్టర్ సంధ్య ఆరోగ్యం మరియు పెండింగ్ సాలరీ కొరకు, బ్రదర్ కోటేశ్వరరావు గవర్నమెంట్ జాబ్, క్రమంగా ఇజియఫ్ జరుగునట్లు, సిస్టర్ రత్న సహోదరుల రక్షణ కొరకు మరియు తండ్రిగారి ఆరోగ్యం నిమిత్తం, బస్ డిపో గర్ల్స్ హాస్టల్ నందు ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**నాచారం :**

ప్రీమియర్ ఇన్స్టిట్యూట్స్(ఐఐసిటి, సిసిఎంబి, యెన్‌జిఆర్ఐ) మరియు హబ్సిగూడలోని 18 కాలేజీస్‌లో కొత్త పరిచయాల కొరకు, గర్ల్స్ హాస్టల్, ఇబిఎస్ కొరకు, హెచ్ఎంటి నగర్ బిబియస్, దుర్గా నగర్ బిబియస్, ఇబియస్, ఈజిఎఫ్ లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –
నల్గొండ– సహో॥ రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో॥ విజయ్ కుమార్
స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్‌నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**నల్గొండ :**

రీజినల్ కమిటీ మరియు కౌన్సిల్ కలిగియుండుటలో దేవుడు సహాయం చేసినందులకు, నూతన్ రీజినల్ కోఆర్డినేటర్ మరియు కమిటీ మెంబర్స్ బట్టి స్తుతించండి.

ఏప్రిల్ 13 నుండి 19 వరకు హుజూర్ నగర్ లో జరగనున్న ఎల్.టి క్యాంప్ కొరకు, విద్యార్థులు సిస్టర్ శిరీష తండ్రిగారు మరియు బ్రదర్ జోసఫ్ తండ్రిగారి ఆరోగ్యం కొరకు, నల్గొండ లోని గ్రాడ్యుయేట్ల కొరకు, మహాత్మ గాంధీ యూనివర్సిటీలోని గర్ల్స్ మినిస్ట్రీ కొరకు, విద్యార్థుల ఫలితాల కొరకు, జాబ్స్ కొరకు ఎదురుచూస్తున్న వారి గురించి ప్రార్థించండి.

**మహబూబ్ నగర్ :**

మార్చ్ 8–10 వరకు జరిగిన మినీ డిటి క్యాంప్, ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

డి.టి. క్యాంప్ కు అటెండ్ అయిన పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు స్టెబిలైజ్ అగునట్లు, పాలమూర్ యూనివర్సిటీ నందు బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, రానున్న కమిటీ కొరకు, ఏప్రిల్ 12–18 న జరుగు ఎల్టి క్యాంప్ కు విద్యార్థులు అటెండ్ అగునట్లు, డిగ్రీ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, యాక్టివ్ గ్రాడ్యుయేట్స్ వెళ్ళిపోతుండగా రానున్న విద్యాసంవత్సరంలో మినిస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి.

**కోదాడ :**


పరిచర్య అంతటిలో దేవుని నడిపింపు మరియు సీనియర్ అడ్వైజర్స్ ఇన్వాల్వ్ అయిన విధానం బట్టి దేవుని స్తుతించండి.

రానున్న విద్యాసంవత్సరంలో వార్షిక ప్రణాళిక, నూతన కమిటీ, సిస్టర్ యశోద ఆరోగ్యం, బైబిల్ స్టడీస్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ నిమిత్తం ప్రార్థించండి.

















# ఇ.యు విద్యార్థి కెరీర్


మనసంతా ఆందోళనగా ఉంది. నా చేతగానితనము నన్ను వెక్కిరిస్తున్నట్లు అన్పిస్తూ వుంది. పడుకున్నానే గాని నిద్ర పట్టడము లేదు. గతమంతా కళ్ళముందు కదులుతూ ఉంది. అవును ఒక పేద క్రైస్తవ కుటుంబములో పుట్టాను. చాలీచాలని జీతముతో నలుగురి పిల్లలను చదివించడం నాన్న వల్ల అవ్వక సర్కారు బడికి పంపించాడు. చిన్నవాడినైనా నన్ను ముద్దూ, మురిపెంగా చూసుకొనే తీరిక లేదు తల్లిదండ్రులకు. ఎపుడూ కష్టపడి పనిచేస్తూ అలిసి పోయేవారు. మా అమ్మనాన్నలు చేసే ప్రార్థనల వల్లనేమో దేవుని అదృశ్యహస్తం మమ్మల్ని కాపాడుతూ ఉండటం వలన అందరూ పై చదువులకు వెళ్ళారు. వారి వెనకాలే నేనూ పట్నంలో సీటు రావడం వలన బి.టెక్ చేరాను. మొదట్లో చాలా భయపడ్డాను. పట్నంలో అందరూ ఫాస్టే. వారి స్టయిల్, కమ్యూనికేషన్ స్కిల్స్ వారి ముందు నేనెంత. లెక్చరర్ పాఠం చెప్పుకుంటూపోతూ ఉంటే ఇట్టే నేర్చుకొనే వాళ్ళు. నాకు ఏమాత్రం అర్థమయ్యేది కాదు. పక్క రూంలో ఉన్న సీనియర్ అన్న వల్ల E.U. పరిచయమయ్యి బైబిల్ స్టడీస్‌కు వెళ్ళడం ప్రారంభించాను. ఎపుడూ దిగులుగా నిరాశగా ఉన్న నాకు E.U. అన్నలు చూపే ప్రేమ, అభిమానం, ఆప్యాయత తీసుకొనే కేర్, ఎడారిలో వాన కురిసినట్లు అనుభూతి కలిగేది. క్యాంపులు, బైబిల్ స్టడీస్‌కు తప్పకుండా అటెండ్ అవడం, చర్చికి వెళ్ళడం ఎపుడూ మానలేదు. బైబిల్ చదవడం, ప్రార్థన చేసుకోవడం రోజూ చేస్తున్నా ఏదో తెలియని బాధ కృంగదీస్తుంది. నాకు చేతనైనంతగా పరిచర్యలో పాల్గొంటున్నా, ఏదో అశాంతి. అన్నీ యాంత్రికంగా చేస్తున్నట్లు అన్పిస్తుంది కొన్నిసార్లు. చదువులో తగినట్లు రాణించక పోవడమే దీనికి ముఖ్యకారణం. ఎందుకు నేను చదువలేక పోతున్నాను. నాకు అందరిలాగా ఇంగ్లీషు రాదు. కమ్యూనికేషన్ స్కిల్స్ అంతకన్నా లేవు. మనసులోని భావాన్ని పూర్తిగా చెప్పలేని పరిస్థితి. అదే నా చేతగాని తనం. దేవుని పని చేస్తున్నాను. దేవుడు చదువు విషయంలో సాయం చేస్తాడనుకున్నా! ప్చ్! ఫస్ట్ సెమిస్టర్ లో బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. I.C.E.U. కమిటీకి నేను పనికిరాలేదు. కమిటీలోకి అన్న వాళ్ళు తీసుకోనందుకు కాదు ఈ బాధ. చదవలేక పోతున్నందుకు. ఎంత కష్టపడ్డా మార్కులు తెచ్చుకోలేక పోతున్నా. ఇలాంటి ఆలోచనలతోనే రాత్రంతా గడిపాను నిద్రలేక.

ఉదయాన్నే సీనియర్ అన్న వచ్చి తమ్ముడూ ! ఈ రోజు బిలీవర్స్ రిట్రీటు ఉంది మరిచిపోయావా? అని అన్న చెప్పేంతవరకు గుర్తు రాలేదు. త్వరగా రడీ అయ్యి మీటింగ్ హాలుకు వెళ్ళాను. అన్ని కాలేజీస్ నుండి వచ్చిన గర్ల్స్, బాయిస్ స్టూడెంట్స్ అప్పటికే వచ్చారు. ఆరోజు సెషన్‌లో "డేవిడ్ రాజకుమార్" అన్న చెప్పిన 'కెరీర్‌గైడెన్స్' నన్ను ఎంతో ప్రభావితం చేసింది. ఒక E.U. విద్యార్థి తన చదువులో రాణించడం దేవుని ఆజ్ఞ. ప్రతి విద్యార్థి దేవుడు తనకు ఇచ్చిన సమయం, నేర్చుకోవడానికి అందివచ్చిన అవకాశాల గురించి దేవుడికి లెక్క చెప్పాలి. ఎందరికో లేని చదువుకొనే అవకాశమిచ్చాడు. బోధించే గురువులనిచ్చాడు. కళాశాలలో వసతులనిచ్చాడు. ప్రతి E.U. విద్యార్థి ఈ అవకాశాల్ని అందిపుచ్చుకొని, మేధస్సును పెంపొందించుకొని దేవుని ఉద్దేశ్యాలను నెరవేర్చాలి. కష్టపడి చదువుకోవడం వలన మానసిక వికాసం పెరిగి దేవుని వాక్యాన్ని మరింతగా అర్థం చేసుకోవడానికి సాయపడుతుంది. దేవునితో సహవాసం మానసిక వికాసం విద్యార్థిని గొప్ప వ్యక్తిగా మారుస్తాయి. లోకంలోని శాస్త్రజ్ఞులకు కేవలం మానసిక వికాసం మేధస్సు మాత్రమే ఉంటాయి. కాని విశ్వాస విద్యార్థికి మేధస్సు, వికాసం, విశ్వాసంతో పాటు దేవునితో సహవాసం, పరలోక జ్ఞానము కూడా ఉంటాయి.

ఇలా జ్ఞానం పొందిన విశ్వాస విద్యార్థి సమాజంలోని లోపాలను అర్థము చేసుకొని, పరిష్కార మార్గాలు చూపగలడు. సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులకు సాధ్యం కాని పరిష్కార మార్గాలు విద్యాధికులైన అధికారులుగా ఉన్న E.U. స్టూడెంట్స్ మాత్రమే చేయగలరు. ఉదా:– యోసేపు.

విశ్వాస రాజకీయ నేతలు, విద్యాధికులైన అధికారులు E.U. విద్యార్థుల నుండే రావాలి. దేశాన్ని సమర్థవంతంగా, నిస్వార్థంగా పరిపాలనను అందించే IAS, IPS అధికారులు E.U. విద్యార్థుల నుండే రావాలి. కోట్లకొద్ది ప్రజానీకాన్ని గుప్పెట్లో పెట్టుకోగల శక్తిగల టి.వి మాధ్యమాన్ని శాసించే టి.వి. ఛానల్ అధినేతలు E.U. విద్యార్థుల నుండే రావాలి. దేవుని సేవకు, సువార్తకు కోట్ల కొలది సొమ్మును సంపాదించగల సాఫ్ట్‌వేర్ టెక్నోక్రాట్స్ E.U. విద్యార్థుల నుండే రావాలి. అమాయక ప్రజల రక్తాన్ని పీల్చి తమసంచులు నింపుకొనే రాక్షస వైద్యులు కాక, కరుణను చూపించి మానవ సంబంధాలను అర్థము చేసుకొనే ప్రేమమూర్తులైన వైద్యులు E.U. విద్యార్థుల నుండే రావాలి. "నీ రాజ్యం వచ్చును గాక ! నీ చిత్తం పరలోకమందు నెరవేరునట్లు భూమి మీదను నెరవేరును గాక!" అంటూ ప్రార్థన

(Continue... 16 page)








## జాన్ విక్లిఫ్ (1330-1384)

# మత సంస్కరణ ఉద్యమ వేకువ చుక్క

"ప్రతి విశ్వాసిపై పరిశుద్ధ గ్రంథము అత్యధిక అధికారము కలది, అది వారి విశ్వాసానికి ప్రమాణము మరియు స్వాతంత్ర్యానికి పునాది".

14వ శతాబ్దములో సంఘం ఆత్మీయంగా, నైతికంగా పతనమయ్యింది. అవినీతి విస్తరించి తప్పుడు మత సిద్ధాంతాలు, ఆచారాలు ఎక్కువయ్యాయి. ఆధ్యాత్మిక బోధనలు చిన్నచూపుకు గురయ్యాయి. సంఘానికి సంబంధించిన ధనం అంతా ఎక్కువ భాగం సన్యాసుల ఆశ్రమాలకు (మొనాస్టరీలు) చెందినవే. ధనవంతులైన వారు తమ పాప క్షమాపణ నిమిత్తం మరియు చనిపోయిన ఆత్మలకు పూజ (మాస్) జరిపించే నిమిత్తం ఎక్కువ ధనాన్ని బహుమతిగా ఇచ్చేవారు. ఆ దినాలలో ఇంగ్లండ్ దేశంలో మొనాస్టరీ వారే దేశమంతటిలో ఎక్కువ భూమిని కలిగి ఉండేవారు. క్రైస్తవ అధిపతులు (అబ్బోట్స్) మరియు సన్యాసులు (మాన్క్స్) ఈ లోకాశలలో మునిగి, తమ పిలుపుకు ఉన్న ఉద్దేశాన్ని మరచి ఐహిక వాంఛలతో జీవించసాగారు. ఈ సమయంలో సంఘాన్ని ఎక్కువగా వ్యతిరేకించిన వ్యక్తులలో ముఖ్యుడు జాన్ విక్లిఫ్. అతడు ఒక రోమన్ కాథలిక్ గురువు, తత్వ వేత్త మరియు వేదాంతి. ఆయనను సంఘచరిత్రలో 'మత సంస్కరణ ఉద్యమ వేకువచుక్క' గా అభివర్ణిస్తారు.

**బాల్యము మరియు విద్యాభ్యాసము :**

విక్లిఫ్ ఇంగ్లండ్ లోని ఉత్తర యార్క్ షైర్ నగరంలో జన్మించాడు. ఇతని తండ్రి ఒక ప్రభుత్వాధికారి. 1345 లో విక్లిఫ్ ఆక్స్‌ఫర్డ్ నందలి మెర్టన్ కళాశాలలో చేరాడు. 1360 లో బల్లియోల్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాడు. తరువాత 9 సంవత్సరాలు పరిశోధన చేసి 1372 లో డాక్టరేట్ అందుకున్నాడు. తత్వశాస్త్రములో అతనికి గల జ్ఞానాన్ని బట్టి అతడిని 'ఆక్స్‌ఫర్డ్ పుష్పము' అని పిలిచేవారు. విద్యలో అతనికి గల ఉన్నత ప్రమాణాల వలన 1366 లో రాజకొలువులో పనిచేయుటకు అతనికి అవకాశము కలిగింది. విక్లిఫ్ యాన్స్టెస్టార్ రాజైన జాన్ ఆఫ్ గాంట్ సంరక్షణలో పనిచేశాడు.

**సంఘ సంస్కరణకై పోరాటం :**

విక్లిఫ్ దేవుని వాక్యమను ఖడ్గాన్ని వాడి అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా పోరాడాడు. నిజ సిద్ధాంతానికి, బైబిల్ ఏకైక పునాది అని విశ్వసించాడు. "బైబిల్ ప్రకారం సంఘానికి శిరస్సు ప్రభువైన యేసు క్రీస్తే గాని, పోప్ కాదని" నిర్భయంగా ప్రకటించాడు. పోప్‌ను క్రీస్తు విరోధిగా విక్లిఫ్ పరిగణించాడు. ధనము, మోసము, హింస మొదలైన విషయాలలో పోప్ ఖచ్చితంగా క్రీస్తు విరోధిగా ఉన్నాడు. సిద్ధాంతములో, మరియు జీవనశైలిలో ప్రభువైన యేసు క్రీస్తును అనుసరించువాడే నిజమైన పోప్ అని ప్రకటించాడు విక్లిఫ్.

మత రాజకీయాలపై విక్లిఫ్ చేసిన ఎదురుదాడి విజయవంతం కాలేదు. కాని ' ప్రభువు యొక్క ఆధిపత్యము ' గూర్చి అతడు చేసిన ప్రసంగాలు సంఘాన్ని ఎంతో కలవరపెట్టాయి. రాజు యొక్క అధికారము దేవుని నుండి వచ్చినది కనుక క్రైస్తవ మతాధికారులపై దేవుని ప్రతినిధిగా రాజునకు అధికారము ఉంది. పాపములో ఉండిన పోపులకు లోబడకుండా సంఘాన్ని పునరుద్ధరించే బాధ్యతను రాజు కలిగివున్నాడు. రాజు ప్రతినిధిగా పోపులను ఎదుర్కొనడానికి మరియు పోపు యొక్క అధికారాన్ని తగ్గించడానికి తన అధికారాన్ని ఉపయోగించాడు విక్లిఫ్. ఫలితంగా సంఘముచే తిరస్కరింపబడి, 1377 లో పరిశుద్ధ పౌలు దేవాలయము నందు బిషప్పుల ఎదుట దోషిగా నిలువబడ్డాడు విక్లిఫ్. అతని క్రొత్త బోధనలకు జవాబును వారు కోరారు.

పోపులతో అతనికి వివాదము 1378 లో సంఘమునకు మూల సిద్ధాంతమైన 'వస్తు మార్పిడి' ని వ్యతిరేకించటం వలన కలిగింది. నిజమైన క్రీస్తు ప్రత్యక్షతను బహిరంగంగా విశ్వసినన్నా ప్రభు సంస్కారములో పాలుపొందడమే కాకుండా క్రీస్తును విశ్వాసముతో స్వీకరించుట ప్రాముఖ్యమైనదని ప్రకటించాడు. ఈ విషయంలో మత గురువుపై ఆధారపడవలసిన పనిలేదు,

ఎందుకనగా ప్రతి క్రైస్తవ విశ్వాసి తనకు తానుగా క్రీస్తును పొందగలడు అని ప్రకటించాడు.

విక్లిఫ్ అనేక పుస్తకాలు రచించాడు. తన రచనలలో సంఘ దోషాలను ఖండించాడు. దీని వలన గొప్ప అలజడి రేగింది. రోమన్ కేథలిక్ మతనాయకులు విక్లిఫ్ ను బహిష్కరించారు. 3 నెలల కాల వ్యవధిలో రోమ్ లోని న్యాయస్థానము ఎదుట హాజరు కావాలని పోప్ ఆజ్ఞాపించాడు. కాని అక్కడకు వెళ్తే తాను ఇంగ్లండ్ కు సజీవంగా తిరిగి రాలేనని ఎరిగి విక్లిఫ్ రోమ్ వెళ్ళడానికి నిరాకరించాడు. ఇంగ్లండ్ లోనే సంఘ సమావేశానికి హాజరు కావలసిందిగా ఇంగ్లండ్ ఆర్చి బిషప్ విక్లిఫ్ ను ఆదేశించాడు. అతడు రాజు భద్రత క్రింద ఉన్నాడు కనుక లండన్ లోని సమావేశానికి హాజరగుటకు సమ్మతించాడు. ఆ సమావేశంలో విక్లిఫ్ రచనలు దుర్భోదతో కూడినవి అని తీర్మానించారు నాయకులు. కాని ఆ సమావేశం జరుగుతువుండగానే అకస్మాత్తుగా భూకంపం సంభవించి పునాదులు కదలగా, ప్రతి ఒక్కరు భయంతో పరుగులు తీశారు. ఆ విధంగా తన విచారణను తప్పించుకున్న విక్లిఫ్ కొన్ని దినాలు స్వేచ్ఛగా తన రచనలు మరియు బోధన కార్యక్రమాలను కొనసాగించాడు.

**లాటిన్ నుండి ఇంగ్లీష్ లోనికి బైబిల్ అనువాదం :**

విక్లిఫ్ తన అభిప్రాయాలను సంపూర్తిగా బైబిల్ ను ఆధారం చేసికొని వెల్లడి చేయుట వలన, తన బోధనలచే సంఘానికి విలక్షణమైనాడు. ప్రతి వ్యక్తి బైబిల్‌ను పఠించుటకు వ్యక్తిగతముగా హక్కు వున్నది కనుక లేఖనములన్నియు సామాన్యమైన వాడుక భాషలో అనువదించబడాలని అతడు భావించేవాడు.

విక్లిఫ్ కొంతకాలం అనారోగ్యానికి గురయ్యాడు. అతని ఆరోగ్యము ప్రతికూలించినప్పటికీ దేవుడు ఆ దినాలన్నిటినీ ఎంతో ఫలభరితం చేశాడు. తన మిత్రులైన హ్యారీ ఫోర్డ్, నికోలస్‌లతో కలిసి బైబిల్‌ను మొట్టమొదటిగా లాటిన్ నుండి ఇంగ్లీష్ లోనికి అనువదించాడు. వారు దీనిని రాయడానికి ఖండాంతర భాషను ఉపయోగించారు. సామాన్య ప్రజలకు ఈ అనువాదము క్లిష్టమైనదిగా ఉండేది. విక్లిఫ్ మరణించిన తరువాత ఈ బైబిల్ సవరించబడి సామాన్యమైన వాడుక భాష లోనికి లిఖించబడింది.

ఆంగ్లంలోనికి బైబిల్‌ను అనువదించడం, కాపీ చేయడం, మరియు ప్రచురించటం చేయాలనే విక్లిఫ్ ప్రయత్నాలలోని ముఖ్య ఉద్దేశ్యం "క్రైస్తవులు సువార్తను వివరంగా తెలుసుకొని, అధ్యయనం చేయడానికి ఇది ఎంతో సహకరిస్తుంది" అని అతడు బలంగా నమ్మడమే. ఇంగ్లాండ్ చర్చి మరియు రాజు విక్లిఫ్ కు అనుకూలంగా ఉన్నప్పటికీ, పోప్ అతనిని వ్యతిరేకించాడు. అయినప్పటికీ విక్లిఫ్ "మరణం వరకు నా విశ్వాసానికి నేను కట్టుబడివుంటాను" అని వెల్లడించాడు. అతడు లేఖనముల యొక్క సంపూర్ణ అధికారం గురించి అచంచలమైన నమ్మకాన్ని కలిగి, క్రైస్తవులు బైబిల్ అధ్యయనం చేయడంలో సహాయపడటానికి తన జీవితాన్ని అంకితమిచ్చాడు.

ఆయన కృషి ఫలితంగా 14 వ శతాబ్దంలోనే బైబిల్ సందేశం సామాన్య ప్రజలకు అందించబడింది.

**విక్లిఫ్ సంస్థను నెలకొల్పుట :**


విక్లిఫ్, మరికొందరు బీదలైన అనుచరులు కలిసి ఒక సంస్థను స్థాపించారు. వారిని పేద గురువులు లేదా లోలార్డ్స్ అని పిలిచేవారు. వీరు అధికారం లేని బోధకులు. అనగా వీరికి బిషప్ నుండి అనుమతి (లైసెన్స్) ఉండేది కాదు. వీరు ఇతర పట్టణాలకు, గ్రామాలకు వెళ్లి ప్రజలు ఎక్కువగా వుండే సంత వీధులలో కరపత్రాలను పంచుతూ, లాటిన్ కు బదులుగా ఇంగ్లీషు భాషలో ప్రసంగాలను వారికి వినిపించేవారు. వీరు పరిచర్యను అనేక ప్రదేశాలకు విస్తరింపజేశారు. వాటిలో బ్రిస్టల్, అమెర్హ్యాం మరియు విండ్సర్ ముఖ్యమైనవి. ఈ ఉద్యమాన్ని 1382లో నిషేధించారు. కాని వారి పరిచర్య చిన్న చిన్న విశ్వాస గుంపులుగా ఏర్పడి అంతకంతకు బలపడింది.

**ముగింపు :**

విక్లిఫ్ తన జీవితంలోని చివరి రెండు సంవత్సరాలు పక్షవాతముతో బాధపడ్డాడు. 1384 డిసెంబర్ లో, ఒక ఆరాధనలో పాల్గొని అక్కడే పక్షవాతము యొక్క తీవ్ర తాకిడికి గురై మరణించాడు. విక్లిఫ్ ఎటువంటి సంస్కరణలు చేపట్టనప్పటికీ అతని ఆలోచనలు జీవము కలిగినవై తరువాతి కాలంలో సంస్కరణలు త్వరితగతిని జరుగుటకై నాంది పలికాయి. ఆయన ఆలోచనలతో ప్రభావితమై జాన్ హస్, మార్టిన్ లూథర్, విలియం టిన్డేల్ మొదలగు వారు గొప్ప సంఘసంస్కర్తలుగా వెలుగొందారు.

1415 వ సంవత్సరంలో కాన్‌స్టాన్స్ కౌన్సిల్ (కాథలిక్ సంఘం) వారు విక్లిఫ్‌ను ఒక తిరుగుబాటుదారునిగా ప్రకటించారు. అతని దేహాన్ని వెలికి తీసి, ఎముకలను కాల్చి, ఆ బూడిదను సమీపంలోని స్విఫ్ట్ నదిలో పడేశారు. కాని విక్లిఫ్ యొక్క సంస్కరణ అగ్నిజ్వాలలను మాత్రం ఆ కౌన్సిల్ ఆర్పివేయలేకపోయింది. ఆ వేకువచుక్క తన కాంతిని మరింత ప్రకాశవంతంగా లోకమంతటా ప్రసరింపచేసింది.

(పై వ్యాసము జెఫరీ హాంక్స్ రచించిన '70 గ్రేట్ క్రిస్టియన్స్ – ఛేజింగ్ ది వరల్డ్' అను పుస్తకము మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.) – సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.




– పి.బి.యస్

# పరిశుద్ధ గ్రంథము నందు ఒక పాఠ్యభాగ పరిశీలన

**ఉపోద్ఘాతము :-**

లేఖనాలను పరిశోధించడం అంటే దూరంగా ఉన్న పర్వతము వైపు ప్రయాణం చేయడం వంటిది. ఎంత ఎక్కువగా మనం దాని దగ్గరగా, పరిశీలనగా చూస్తే అంత ఎక్కువ విశేషాలను కనుగొనగలుగుతాం. ఎక్కువ సమయం వాక్యభాగాన్ని చూస్తున్నప్పుడు అందలి ప్రతి అంశాన్ని పూర్తిగా, విశదంగా, క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి వీలౌతుంది. ఇతరుల సహాయం లేకుండా మనంతట మనమే వాక్యభాగ విషయాలను గుర్తించినప్పుడు ఎంతో సంతోషకరమైన, ఆశ్యర్యకరమైన అనుభవాలు కలుగుతాయి. ఈ క్రొత్త ఆనందకర అనుభవం దేవుని వాక్యమును వ్యక్తిగతంగా అన్వయించుకొని దాని ప్రకారం జీవించడానికి, ఇతరులకు ధృఢ నిశ్చయతతో యదార్థంగా బోధించడానికి మనలను ఎంతో ప్రోత్సహిస్తుంది. ఇక్కడ మనం దేవుని వాక్యాన్ని ఏ విధంగా పఠిస్తామో తెలుసుకుందాము.

**మార్కు సువార్త 4:35-41** పాఠం నుండి ఏ విధంగా వాక్యాన్ని పరిశీలిస్తామో తెలుసుకుందాము.

1. వాక్యభాగాన్ని గట్టిగా 6 సార్లు చదవాలి. తరువాత ఈ క్రింది ప్రశ్నలను అడగాలి.

ఎ. ఈ వాక్యభాగంలో నేను ఏమి చూస్తున్నాను ? **(What Can I see ?)**

యేసు, జనులు, శిష్యులు, చిన్న దోనె, మరికొన్ని దోనెలు, సముద్రం, పెద్ద తుఫాను, అలలు

బి. నేను ఏమి తాకుతున్నాను ? **(What Can I touch ?)**

యేసు, శిష్యులు, దోనె, అలలు, గాలి, సముద్రపు నీరు

సి. నేనిమి వాసన చూస్తున్నాను ? **(What Can I smell ?)**

సముద్రం

డి. నేనేమి వినుచున్నాను ? **(What Can I hear ?)**

యేసు మాటలు, జనులు – శిష్యుల మాటలు, తుఫాను వల్ల రేగిన అలల శబ్దం, యేసు గాలిని గద్దించడం, మిక్కిలి నిమ్మళమైన సముద్రం.

ఇ. నేనేమి రుచి చూస్తున్నాను ? **(What I taste ?)**

తుఫాను వలన రేగిన అలల నీటి రుచి

ఎఫ్. ఈ సంఘటన నాకు ఎలా అనిపిస్తుంది ? నా హృదయంలో కలుగుతున్న అనుభూతి ఏంటి ? **(How do I feel ?)**

<u>సాధారణ ప్రయాణం... సాయంకాలం... ఆహ్లాదకరంగా... అకస్మిక తుఫాను... ప్రాణం పోయేంత భయం... యేసు ప్రభువు పట్టించుకోకుండా నిద్రపోతున్నాడన్న బాధతో కూడిన కోపం... ఆయన గద్దింపుకు తుఫాను నిమ్మళమైనప్పుడు ఆశ్చర్యం... ఈయన ఎవరో అన్న సందేహం.</u> కొన్ని క్షణాలు కళ్ళు మూసుకొని, నిన్ను ఈ వాక్యభాగంలోని సంఘటనలో ఉన్నట్లు ఊహించుకో. వ్యక్తులను, వారి సంభాషణలను, భావోద్రేకాలను, స్పందనలను, ప్రతిస్పందనలను గమనించు.

**2. వాక్యభాగంలోని ప్రజలు (People) :**

వాక్యభాగాన్ని పూర్తిగా చదివి అందులోని వ్యక్తులను గుర్తించు. ఒక్కొక్క వ్యక్తికి వర్తించు విషయాలను వ్రాయి. వారు ఏ విధంగా వివరించబడ్డారు? వారు ఏ సంగతులను చెబుతున్నారు? వారు ఏమి చేస్తున్నారు? ఏ విధంగా ప్రతిస్పందిస్తున్నారు? అన్నిటినీ వ్రాయి. ప్రతి చిన్న సంగతిని గుర్తించి వ్రాయి.

ఎ. యేసు :

- అద్దరికి పోదామని శిష్యులతో చెప్పారు.
- ఉన్నపాటున చిన్న దోనెలో శిష్యులతో ప్రయాణమై వెళ్తున్నారు.
- దోనె అమరమందు తలగడ మీద తలవాల్చుకొని నిద్రిస్తున్నారు.
- యేసు నిద్ర నుంచి లేచారు.
- గాలిని గద్దించారు.
- నిశ్శబ్దమై ఊరుకుండుమని సముద్రముతో చెప్పారు
- మీరెందుకు భయపడుతున్నారు ? మీరింకనూ నమ్మికలేక యున్నారా అని శిష్యులతో అన్నారు.

బి. శిష్యులు :యేసు 'అద్దరికి పోదాం' అన్న మాట విన్నారు. జనులను పంపివేశారు. ఉన్నపాటున చిన్నదోనెలో యేసు తీసుకుపోయారు. యేసుని నిద్రలేపారు. బోధకుడా ! మేము నశించిపోతున్నాము. నీకు చింతలేదా అన్నారు. మిక్కిలి భయపడ్డారు.

ఈయన ఎవరో గాలియు సముద్రం ఈయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకున్నారు.

సి. జనులు : పంపివేయబడ్డారు.

**3. వాక్యభాగంలో ఉన్న వివిధ ప్రదేశములు (Places) :**

వాక్యభాగాన్ని చదువుతూ అందులోని వివిధ ప్రదేశాలను ప్రాంతాలను గుర్తించు. పేపరుపై ఒక్కొక్క ప్రదేశం వ్రాసి ఆ ప్రదేశంలో ఏ సంఘటన జరిగిందో దానికేర్పరిచిన భాగంలో వ్రాయి.

ఎ. సముద్రం ఇవతల దరి : సాయంకాలమైంది. యేసు శిష్యులతో "అద్దరికి పోవుదము" అని చెప్పారు. జనులను శిష్యులు పంపివేశారు. ఉన్నపాటున యేసును చిన్న దోనెలో శిష్యులు తీసుకొనిపోయారు.

బి. సముద్ర మధ్యలో : చిన్నదోనెలో శిష్యులు యేసును తీసుకువెళుతున్నారు. ఆయన వెంట మరికొన్ని దోనెలు వచ్చాయి. పెద్ద తుఫాను రేగి యేసు ఉన్న దోనె మీద అలలు కొట్టాయి.

–దోనె నీటితో నిండింది.

–ఆ దోనెలో యేసు అమరమందు నిద్రపోతున్నారు.

–శిష్యులు ఆయన్ను లేపారు.

–యేసు లేచారు, గాలిని గద్దించారు.

–నిశ్శబ్దమై ఊరుకుండుమని సముద్రముతో చెప్పారు.

–గాలి అణిగి మిక్కిలి నిమ్మళమైంది.

–శిష్యులు భయపడి ఈయన ఎవరో... చెప్పుకున్నారు.

**4. సమయ సూచికలు (Times) :**

వాక్యభాగములో సమయమును సూచించు సంగతులను గమనించు. కొన్నిసార్లు ఈ 'సమయపదాలు' చాలా చిన్నగా ఉంటాయి. గమనించకుండా ముందుకు వెళ్ళే ప్రమాదం ఉంది. అన్నిటినీ వ్రాయి.

ఎ. ఆ దినమే, సాయంకాలమైనప్పుడు, ఉన్నపాటున : "అద్దరికి వెళ్ళదాం" యేసు శిష్యులతో అన్నారు. జనులను శిష్యులు పంపివేశారు. యేసును చిన్న దోనెలో తీసుకుపోయారు.

బి. అప్పుడు : యేసు శిష్యులు చిన్నదోనెలో వెళుతున్నారు. (37) : ఆయన వెంబడి కొన్ని దోనెలు వస్తున్నాయి.

సి. అప్పుడాయన (40): శిష్యులు తుఫానుకు భయపడి యేసుని నిద్రలేపగా, ఆయన లేచి గాలిని గద్దించి, గాలి మిక్కిలి నిమ్మళమైనప్పుడు మీరింకనూ (40) :గాలి, సముద్రమును గద్దించిన తరువాత

**5.వాక్యభాగంలో సంగతులు (Things happened) :**

జరుగుతున్న సంగతులు, విషయాలు, జరిగిన సంగతులన్నీ క్రమంగా ఒకదాని తరువాత ఒకటి వ్రాయి.

– చిన్న దోనెలో యేసు, శిష్యులు అద్దరికి ప్రయాణమైనారు.

–పెద్ద తుఫాను రేగి వారి దోనెలో నీళ్ళతో నిండిపోయింది.

– యేసు అమరమందు నిద్రపోతున్నారు.

– శిష్యులు యేసును లేపారు.

– యేసు లేచి గాలిని, సముద్రమును గద్దించగా

– సముద్రం మిక్కిలి నిమ్మళమైంది.

**6. క్రియాపదాలు (Activity / Action Words) :**

వాక్యభాగంలోని క్రియాపదాలను గుర్తించు. సంఘటనలో ఎవరు ఏమి చేస్తున్నారు ? ఎప్పుడు జరుగుతున్నాయి? ముందే జరిగాయా ? ఇక ముందు జరగబోతున్నాయా ? అని గమనించి వ్రాయి.

పోదుమని చెప్పగా

పంపి వేసి

తీసుకొని పోయిరి.

వెంబడి మరికొన్ని దోనెలు వచ్చెను.

పెద్ద తుఫాను రేగి... దోనె నిండిపోయింది.

నిద్రించుచుండెను

నిద్రలేపి.... అనిరి

ఆయన లేచి... గద్దించి... చెప్పగా... మిక్కిలి నిమ్మళమైనది.

**7. పదే పదే వచ్చిన పదాలు (Repetition in the Passage) :**

వాక్యభాగంలో మరలా మరల రచయిత ఉపయోగించిన పదాలను గుర్తించు. ఒక విషయం యొక్క ప్రాధాన్యత ఆధారంగా పదే పదే వ్రాయబడి ఉండవచ్చు. అందుకే అవి ప్రాముఖ్యమైనది. ప్రతిసారి పదే పదే చెప్పటంలో వేరే అర్థం ఏమైనా వస్తుందేమో గుర్తించాలి.

– దోనె – గాలి... – సముద్రం....

**8. చిన్న పదాలు / చాలా చిన్న సంగతులు**

వీటిని గమనించడం, గుర్తించడం కష్టంగా అనిపించవచ్చు. కాని చిన్న పదాలు కూడా వాక్యభాగములో చాలా ప్రాముఖ్యమైనవి. ఆ పదాలు చేస్తున్న పనులు, తెలుపుతున్న సంగతులు జాగ్రత్తగా గమనించాలి. అవి లేకుంటే మనం పాఠ్యభాగంలో చాలా కోల్పోవడానికి అవకాశం ఉంది. అప్పుడు

(37) – చిన్న దోనెలో వెళుతున్నప్పుడు పెద్దతుఫాను అందుకాయన

(39) – నీకు చింతలేదా ? అని శిష్యులనగా అప్పుడాయన

(40) – సముద్రం నిమ్మళమైనప్పుడు.

ఇలాంటి వాక్యపఠనం ద్వారా దేవుడు మనం గ్రహించలేని గొప్ప సంగతులను వ్యక్తిగతంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాడు అని గ్రహించు. అప్పుడు ఈ రకమైన పరిశీలన చేస్తూ ఎక్కువ సమయం గడపటానికి ప్రోత్సాహించబడతావు. పరిశుద్ధాత్ముని మీద ఆధారపడు. ఆయన దివ్యవాక్యం ద్వారా దేవుణ్ణి తెలుసుకునే గొప్ప ఆనందాన్ని అనుభవించు.

**-సశేషం**

– సహోదరి **మాధవి సుధీర్ కుమార్,** యు.ఇ.యస్.ఐ. స్టాఫ్




Name of th Book : **'Visions of Vocation'**

Publishers : Intervarsity Publishers India

Author : Steven Garber


Pages : 250

Cost : 180/-

I believe that we need to shift our focus from expounding deep spiritual truths to understanding practical and realistic ways of obeying God. Christianity boils down to denying yourself daily and taking up your cross daily. The book 'Visions of Vocation' exactly does that. Vocation as the book defines, is wholesomeness. It addresses a wide range of relationships, responsibilities,work, family, neighbors, citizenship and living before the face of God.

The book talks on how to love and be in the service of God. The author Steven Garber uses narratives, movie references, personal experiences to the point clear and understandable. As believers we also need to be responsible citizens, be aware of basic civic sense and must feel responsible for the social and cultural conditions. This books rightly addresses these important issues.

For believers who want to take their calling seriously, this book is a feast. It gives new perspectives and dimensions to our old problems.




I've thoroughly gone through the book and have been blessed. And as it is my habit to underline the beautiful phrases and sections for my future reference, I'd like to quote few so that y'all get an insight into this wonderful book of the time.

"We are called to be common grace for the common good".

"There are men and women who saw themselves implicated in history, responsible for history, and gave the years of their lives to see their culture transformed."

"The secret of a man is the secret of his responsibility".

"Knowing what you know about yourself and the world, what are you going to do?"

"A mind without a heart is nothing."

"How does one learn to see with the eyes of the heart, to see oneself as responsible for the way world is and isn't? Not a cheap question, and there are no cheap answers."

Happy reading. God bless.

- **Dr. Manohar Paul,** Hyderabad.



# – హెల్త్ కేర్

# వేసవి చిట్కాలు

**1. వేసవి కాలంలో చిన్న పిల్లలు, వృద్ధుల విషయంలో తీసుకోవలసిన సాధారణ జాగ్రత్తలు ఏమిటి ?**

జ. వేసవి కాలంలో అందరి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నూలు బట్టలు ధరించాలి. బిగుతైన, సిల్క్ దుస్తులను ధరించరాదు. ఉదయం 11గం॥ నుండి సాయంత్రం 4గం॥ల మధ్య బయటికి వెళ్ళడం మానాలి. అత్యవర పరిస్థితులలో బయటకు వెళ్ళాలంటే చలువ అద్దాలు, టోపి వాడాలి. నీళ్ళ సీసా వెంట ఉండటం ఎంతైనా మంచిది. సన్‌స్క్రీన్ లోషన్‌ను వాడడం, గొడుగు ఉపయోగించడం విషయంలో అశ్రద్ధ చేయరాదు.

**2. ప్రతి రోజు 6 నుండి 8 గంటలు శీతలీకరణ గదులను వినియోగించవచ్చా ? దీనివలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయా ?**

జ. సుదీర్ఘ సమయం ఎ.సి.ని ఉపయోగించుట వలన సున్నితమైన శరీరతత్వం కలవారికి, ఎలర్జీ సంబంధిత సమస్యతో ఉన్న వారికి శ్వాస సంబంధిత విషయములలో సమస్య తలఎత్తవచ్చు. ఆస్మా, జలుబు, దగ్గు, తలనొప్పి, చర్మం ఎండినట్టుగా మారడం మొదలుగునవి శాశ్వత సమస్యలు కావచ్చు. క్రమంగా ఎ.సి. మెష్‌లను శుభ్రంగా ఉంచుకొని గదిలో దుమ్ము ధూళి లేకుండా చూచుకోవాలి.

**3. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో శీతల పానీయాలు, చల్లని నీరు, ఉప్పు లేక చక్కెర కలిపిన చల్లని నిమ్మ సోడా సేవించవచ్చా ?**

జ. ఆరు బయట లభించే శీతలపానీయాలు, ఉదా: చెఱుకు రసం, పండ్ల రసాలు సేవించడం వల్ల మనకు అంటువ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, వాంతులు, విరోచనాలు సోకవచ్చు. గృహంలో తయారు చేసుకున్న మజ్జిగ, ఎలక్ట్రాల్ పానీయము సేవించవచ్చు. మట్టి కుండలో నీరు ఎంతో శ్రేష్టమైనది. పరిశుభ్రంగా లభించే కొబ్బరి బోండా తీసుకోవచ్చు.

**4. వేసవిలో చన్నీటి స్నానం చేయవచ్చా ?**

జ. ఆరోగ్యకరమైన వ్యక్తి గది ఉష్ణోగ్రత వద్ద చల్లని నీటిని స్నానానికి వాడవచ్చు. శ్వాస సంబంధితమైన సమస్యలున్న వారు గోరువెచ్చని లేక సాధారణ వేడినీటితో స్నానం చేయవచ్చు. ఘాటైన సువాసననిచ్చు అత్తరును ఉపయోగించరాదు.

**5. వేసవిలో అవలంబించవలసిన ఆహార నియమాలు ఏమిటి ?**

జ. పీచు పదార్థంతో కూడిన ఆహారాన్ని, ఆకు కూరలను దోస వంటి నీరు సమృద్ధిగా ఉన్న కూరగాయలను, వెల్లుల్లి, క్యారెట్, పైన్‌యాపిల్, ద్రాక్ష, సపోటా మొదలగు వానిని పరిశుభ్రంగా నీటిలో శుభ్రపరచి తీసుకోవాలి. మాంసాహారం, నూనెలు, మసాలాను పూర్తిగా తగ్గించుకోవాలి.


**6. వడదెబ్బకు చేయవలసిన ప్రథమ చికిత్స ఏమిటి ?**

జ. మొదటగా శరీరాన్ని చల్లగా ఉండేట్లు చూడాలి. పుష్కలంగా ద్రవపదార్థాలు ఇవ్వాలి. (ఓ.ఆర్.ఎస్, ఎలక్ట్రాల్ పానీయం) చల్లని తడి గుడ్డతో శరీరాన్ని తుడిచి, బట్టలు వదులుగా ఉండేట్లు చూడాలి. తదుపరి చికిత్సకు వైద్యశాలకు తరలించాలి. వడదెబ్బకు వాడవలసిన హోమియో మందు NATRUM MUR 200/ One dram Pills take 10 pills once if there are symptoms of sunstroke.

– డా. మెర్సీ, D.H.M.S., Homoeo Physician,D.M.O. Neelima Hospital, Hyderabad.




# F.A.Qs On Career Guidance




1. కెరీర్ ఎలా ఎన్నుకోవాలి? కెరీర్ ఎంపిక ఎంతవరకు ప్రభావం చూపిస్తుంది? ఒకవేళ నేను తప్పుడు నిర్ణయం తీసుకుని ఉంటే ఎలా?

జ. ప్రతి వస్తువు తయారీ వెనుక ఒక ఉద్దేశం ఉన్నట్టే నన్ను కూడా ఒక ప్రత్యేక ఉద్దేశంతో దేవుడు సృజించాడు అనే స్థిర నిశ్చయత కలిగి నీ (1) సామర్థ్యం (2) నైపుణ్యం (3) వ్యక్తిత్వాల ఆధారంగా కెరీర్ ఎన్నుకుంటే, తప్పుగా ఎంపిక చేసుకునే ఛాన్స్ లేదు. తను ఎన్నుకున్న రంగంలో అత్యున్నతంగా రాణించటానికి కెరీర్ ఎంపిక ప్రధాన మెట్టు. పబ్లిక్, ప్రైవేట్ రంగాల్లో నీ శైలికి సరిపోయే అవకాశాలు చాలా ఉన్నాయి. గ్రాడ్యుయేట్ల సలహా తీసుకో. తప్పు ఎంపిక చేసుకున్నానని పశ్చాత్తాపపడి సరియైన నిర్ణయం చేయడం మంచిది.

2. ఉన్నత చదువుల కోసం ఏ యూనివర్సిటీ మంచిది ?

జ. ఇంటర్ అయిపోయి ఉంటే 5 సం॥ ఇంటెగ్రేటెడ్ కోర్సులకు, డిగ్రీ అయిపోయి ఉంటే పి.జి. కోర్సులకు ఉత్తమమైనవి సెంట్రల్ యూనివర్సిటీలు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో పాటు దేశంలోని మొత్తం 10 యూనివర్సిటీలకు ఎంట్రన్స్ టెస్ట్ CUCET తాజాగా విడుదలైంది. తెలుగు అకాడమీ పాఠ్యపుస్తకములు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు, మాదిరి పరీక్షలు వ్రాస్తే సీట్ తప్పకుండా వస్తుంది. దరఖాస్తు చివరి తేది 13 ఏప్రిల్ 2019, పరీక్ష తేది 25,26 మే 2019

– సహో. ఇ.ఎ. పరంజ్యోతి,
సెక్రటరీ, కెరీర్ గైడెన్స్ డిపార్ట్‌మెంట్
యు.ఇ.యస్.ఐ.–టి.యస్.

3. In addition to securing good marks in my subjects, is there anything else required to build a successful career?

Answer: To build a successful career, we need to develop the following:

(A) Communication skills and English: We should develop the ability to speak fluently in English, and understand other's views. We should also develop the ability to share our ideas freely. We should be able to read and understand books written in English easily. We should improve our reading speed and also pronunciation of words.

(B) Analytical and Reasoning Skills: Any career needs analytical and reasoning skills. We should continue to work on these, right from high-school age. There are ample number of good books and websites to guide us. We should spare at least few hours every month for developing these skills. Working on puzzles will sharpen our mind, and should be practised regurally.

(C) Good character / Etiquette: We should also work on our personality. Good behavior, proper dressing, speaking politely etc… Based on our background, its possible to have certain bad etiquette in us. We need to take help from our graduates and over come them.



4. After completing my B.Tech, I am thinking of learning some soft ware courses and become a software engineer. Please suggest some good software courses ?

A) Considering the current competition and the demands of soft ware industry, it's not easy to get a software job by just attending some courses for 3-4 months. If anyone wants to become a software engineer, he/she should develop the required skills right from the beginning of 1st year of engineering. One should learn a programming language like Java or C from their first or second year itself. There are so many self - help books, websites and tutorial videos available for learning. After learning the student should start writing programs and execute them. Like factorial, Fibonacci and go on to write programs like solving “8 queen problem in chess” etc… Ability to write a program for any given problem is the key. Along with it, the student should also develop good communication skills, analytical and reasoning. The best way to get into software industry is by getting selected disorving campus placements.


5. After completing my graduation, I am planning to focus on cracking Groups or Banking jobs. I am planning to spend at least 3-4 years without any other employement. Some people are discouraging me to do the same. What should I do?

A) Answer to this question varies based on various factors including the God given vision, our talents, skills and abilities, our academic strengths, our financial situation etc… I have seen some students, who have spent 4-5 years of their life in just trying for Civils and later realized that it's not their cup. I have seen few going to Nandyal for bank coaching trying for 2-3 years for bank jobs and couldn't succeed. I have also seen other students who successfully secured government, banking jobs too. Dreaming high is good. But having right understanding of our capabilities is also important. So we cannot give a general answer to this. A student should meet some senior graduates who know about him/her and take honest counselling about this matter. Also, I personally feel that, depending upon financial situation, we should be willing to work on some part time job to support ourselves. If we use our time wisely, we can easily balance job and preparation. Another important acept is, if we want to crack any of these jobs, we should start our preparation from the first year of our graduation itself. We can build our career in some private sector job and continue to prepare and attempt for Govt jobs, so that we will have a progressing career.

**- Bro. Kodanda Ram**, Graduate Member, Executive Committee,UESI - TS

PUZZLE

## ఏప్రిల్ '19 పజిల్ - ఎస్తేరు గ్రంథం (1-10 అధ్యాయాలు)




అడ్డం :

1. అహష్వేరోషు తన రాజ్య ఘనతను ఎన్ని రోజులు ప్రదర్శించెను?
4. యూదాదేశపు రాజధాని ఏమిటి?
5. అదల్యా సహోదరుని పేరేమిటి?
7. మొర్దెకై ఎవరు?
9. హదస్సా తండ్రి పేరేమిటి?
11. వష్తి కంటే యోగ్యురాలిని రాణిగా చేయమని సలహా ఇచ్చినదెవరు?
12. ఎస్తేరు గ్రంథంలో రెండుసార్లు ప్రస్తావించబడిన నపుంసకుల పేర్లేమిటి?
14. అంత:పురములో ఉపవాస ప్రార్థనలు చేసిన స్త్రీ ఎవరు?
15. 'అమాలేకీయుడు' కి మరొక పేరేమిటి?
16. రాజు యెదుటనున్న ఒక ప్రధాని పేరేమిటి?

నిలువు:

2. ఎస్తేరు అనగా పర్షియా భాషలో అర్థమేమి?
3. యూదుల విమోచనదినపు పండుగ ఏది?
4. 'యెహోయాకీను' కు మరొక పేరేమిటి?
6. బీజాశ్వముల మీద అన్ని సంస్థానములకు పంపబడినవి ఏమిటి?
8. యూదుల క్యాలెండర్ ప్రకారం ఎస్తేరు గ్రంథంలో ప్రస్తావించబడిన నెలలపేర్లు ఏమిటి?
9. మొర్దెకైని ప్రధానమంత్రిగా నియమించినదెవరు?
10. జెరేషు భర్త పేరేమిటి?
13. ప్రతి యింటిలో అధికారి ఎవరు?

## మార్చి '19 పజిల్ జవాబులు

**నిలువు**

1. షియోలు
3. పావురము
6. సరకులు
7. నలభై
8. పది
10. నహూము

**అడ్డం**

2. నావికులు
4. చావు
5. ఉపవాసదినము
9. కీర్తనలు
11. సొరచెట్టు
12. మత్స్యము

**విజేతలు**

1. డి. సుధాకర్, సిద్ధిపేట
2. పార్వతి సాంబిరెడ్డి, సంగారెడ్డి
3. పి.రాణి జగదీష్, మిర్యాలగూడ
4. యం. ప్రియ శశికిరణ్, యల్.బి. నగర్
5. శ్యామల అమర్, నాచారం
6. డి. తిరుమల, జమ్మికుంట
7. టి. తుకారాం, రాజన్న సిరిసిల్ల

# కోశాధికారి కలం నుండి.....

## Celebrate His Faithfulness (Exodus 34:22)

ప్రియమైన యు.ఇ.యస్.ఐ. తెలంగాణా సభ్యులందరికి ప్రభువైన క్రీస్తునామములో శుభములు.

ప్రభువు మహాకృపను బట్టి 2018–'19 ఆర్థిక సంవత్సరము మిగులుతో ముగించుకున్నాము. ఆయనకే మహిమ మరియు సహకరించినందుకు మీ అందరికి మనఃపూర్వక వందనములు. మీ కృషికి అభినందనలు తెలుపుచున్నాను. కోశాధికారులు అందరికి ఒక మనవి, మీ స్థానిక ఇ.యు., ఇ.జి.ఎఫ్ సమావేశాలలో తప్పకుండ ప్రత్యేకమైన సమయము తీసుకొని దేవుని స్తుతించగలరు మరియు సభ్యులు అందరికి రాష్ట్ర కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేయగలరు.

దైవజనుడైన మోషేచే వ్రాయించబడినట్లు (నిర్గమ 34:22) "పని చేయడానికి సమయము ఉంది అదేవిధముగా ఆయన నమ్మకత్వాన్ని గుర్తుచేసుకుంటూ సంబరాలు చేసుకోవడానికి కూడా సమయమున్నది", కాబట్టి గొప్ప దేవుడు మన రాష్ట్రము విషయములో చేసిన అద్భుత కార్యాలను బట్టి, మనకివ్వబడిన సంవత్సర బడ్జెట్ ప్రకారము అన్ని అవసరాలు తీరినందులకు, తీసుకున్న నూతన స్టాఫ్ నిమిత్తం, స్టడీసెంటర్ మొదటి ఫేజ్ పూర్తి చేసుకొని రెండవ ఫేజ్ దాదాపుగా సగము పని పూర్తి కావడాన్ని బట్టి, మంచి 'వాటర్ స్ప్రింగ్' దేవుడు దయచేసిన విధానాన్ని బట్టి, సభ్యులు అందరు ఎంతో త్యాగపూరితముగా ఆయన పనిలో పాలుపంచుకున్నందుకు, దాదాపుగా 25% ఇ.జి.ఎఫ్‌లు ఇప్పటికే వారి స్థానిక అకౌంట్స్‌ని మొత్తము ఖాళీ చేసి రాష్ట్రానికి, నేషన్‌కి పంపించి ప్రారంభపు నిల్వ సున్నతో విశ్వాసపూరితముగా మొదలుపెట్టిన దానిని బట్టి హృదయపూర్వకముగా ఆయననే స్తుతిస్తూ మరియొక ఆర్థిక సంవత్సరములోనికి ప్రవేశిద్దాము.

**స్తుతించండి:**

1. గడిచిన ఆర్థిక సంవత్సరమును Rs. 35,000/- మిగులుతో ముగించినందుకు
2. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7 లక్షల కొరకు
2. మన స్టాఫ్‌కి జీతములు పెంచడానికి అవసరమైన ఆర్థిక వనరుల కొరకు
3. స్టడీ సెంటర్ రెండవ స్థాయి మొదటి స్లాబ్ గురించి, భోజనశాల మరియు సమావేశముల గదిపనులకు అవసరమైన మొత్తము రూ. 60 లక్షల గురించి
4. ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ ఆడిట్ కొరకు ప్రార్థించండి.

ప్రశ్న 6: నేషనల్ యు.ఇ.యస్.ఐకి పంపించే కాంట్రిబ్యూషన్ ఎలా పంపించాలి?

జవాబు: రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయము ప్రకారము, నేషనల్ యు.ఇ.యస్.ఐకి పంపించే కాంట్రిబ్యూషన్ కూడా యు.ఇ.యస్.ఐ-టి.యస్‌కు పంపించాలి. ఆ వచ్చిన మొత్తాన్ని ఒక్కసారే స్టేట్ నుండి నేషనల్‌కి పంపించబడుతుంది.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - 7 Lacs | | | |
|---|---|---|---|
| March'19 | | | |
| **Receipts** | **Rs.** | **Payments** | **Rs.** |
| Opening Balance | 141 | Committee Meetings | 7,848 |
| General Fund | 5,63,186 | Camps & Conferences | 21,000 |
| Staff Support | 94,555 | Field Staff Salary | 4,52,081 |
| | | MUT | 5,000 |
| | | Repaires & Maintances | 13,622 |
| | | Office Rent | 12,800 |
| | | Office Staff Salary | 56,350 |
| | | TS - EGF | 3,000 |
| | | Bihar | 16,000 |
| | | UESI | 25,000 |
| | | SWF | 10,023 |
| | | Closing Balance | 35,158 |
| Total | 6,57,882 | Total | 6,57,882 |

# సిలువ మ్రానుపై క్రీస్తు పల్కిన సప్త వాక్కులు

- తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. లూకా 23:34
- నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను. లూకా 23:43
- అమ్మా, యిదుగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. తరువాత శిష్యుని చూచి, యిదిగో నీ తల్లి అని చెప్పెను యోహాను 19:26, 27
- 'ఏలీ, ఏలీ లామా సబక్తానీ' అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము మత్తయి 24:46
- నేను దప్పి గొనుచున్నాననెను. యోహాను 19:28
- సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను. యోహాను 19:30
- అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి – 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. లూకా 23:46

"శిలువ మ్రానుపై క్రీస్తు పలికిన సప్తవాక్కులు
దేవుని హృదయాన్ని, నిత్యత్వాన్ని చూపే కిటికీలు."

– వారెన్ వీయెర్స్‌బీ

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.